ప్రజాశక్తి

శుక్రవారం 7 నవంబర్ 2025 | 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

రాయల్టీ వసూలుపై
16 మందితో కమిటీ

వారం రోజుల్లోగా నివేదిక.!

ప్రజాశక్తి-చీమకుర్తి

గ్రానైట్ రాయల్టీ వసూలు ఏఎంఆర్ ప్రైవేట్ సంస్థకు అప్పగించాక గత రెండు నెలలుగా ఉమ్మడి ప్రకాశం జిల్లా, పల్నాడు జిల్లాలలో ఏర్పడిన గ్రానైట్ సంక్షోభం పరిష్కార దిశగా రాష్ట్ర ప్రభుత్వం సమస్యల అధ్యయనానికి 16 మందితో కమిటీని నియమించింది. గురువారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కమిటీలో కమిటీ చైర్మన్‌గా మైన్స్ డిఎం జిడి శ్రీనివాసరావు, కన్వీనర్‌గా ప్రకాశం జిల్లా డిఎం జిఓటి రాజశేఖర్, సభ్యులుగా మైన్స్ డీడియం జి.శ్రీనివాసచౌదరి, బాపట్ల డిఎంజిఒబి రామచంద్రరావు, పల్నాడు డిఎం జిఓ నాగిని, చీమకుర్తి ఏరియా గ్రానైట్ ఫ్యాక్టరీ అసోసియేషన్ అధ్యక్షుడు కాట్రగడ్డ రమణయ్య, ఎర్రగుంట్ల శ్రీనివాసరావు, మార్టూరు అసోసియేషన్ అధ్యక్షుడు పి సురేష్, సుబ్బరామయ్య, పల్నాడు ఫ్యాక్టరీ అసోసియేషన్ అధ్యక్షుడు వి రాధాకష్ణ జీవన్‌రెడ్డి, చిలకలూరిపేట అసోసియేషన్ తరపున వి ఆంజనేయులు, చైతన్య కష్ణ, ఏపీఐఐసీ యూనిట్స్ తరపున నాగమహేశ్వరరావు, ఏ ఎన్ ఆర్ ప్రైవేట్ సంస్థ తరఫున డి విశ్వనాథరాజు, బి నాగేశ్వరరావును సభ్యులుగా నియమించారు. ఈ కమిటీ పల్నాడు, ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని గ్రానైట్ ప్రాంతాలలో పర్యటించి అక్కడ నెలకొన్న సమస్యలను పరిశీలిస్తారు. ప్రస్తుతం ▶ 2లో

నత్తనడకన 'వెలిగొండ' నిర్మాణ పనులు

▶ మెయిన్ 5లో

ఏం చేస్తారో.?

- భారీ వర్షాలకు జిల్లా అంతటా అస్తవ్యస్తం
- ఏ మాత్రం ముందుకు సాగని హామీలు
- తుపాను తర్వాత కీలక డిఆర్‌సి నేడే..

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

గతంలో చర్చించిన అంశాలు ఏ ఒక్కటీ కార్యరూపం దాల్చకపోగా.. ఇప్పుడు తుపాన్ వల్ల కురిసిన భారీ వర్షాలు జిల్లాను అతలాకుతలం చేశాయి. బయటపడే మార్గం కోసం ఇప్పుడు కార్యాచరణ ప్రణాళిక కీలకం. నిధులు భారీగా అవసరం ఉంది. శాశ్వత చర్యల కంటే తక్షణం చేపట్టాల్సిన మరమ్మతులు కూడా భారీగానే ఉన్నాయి. మొంథా తుపాను తర్వాత శుక్రవారం నాడు కీలక డిఆర్‌సీ జరుగుతోంది. ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జిల్లా మంత్రి వీరాంజనేయస్వామి, జడ్పీ ఛైర్‌పర్సన్, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరుకానున్నారు. శాఖల వారీగా నివేదికలు తయారుచేశారు. పెద్దలు ఏం చేస్తారో.? ఏం చర్చిస్తారో.? చూడాలి.

ఈ డిఆర్‌సిలో నియోజకవర్గాల్లో చిన్న చిన్న సమస్యలు ఏకరువు పెట్టి పోతారా? లేక జిల్లాలో కీలకమైన సమస్యలు, గతంలో హామీలు, చర్చించిన విషయాలపై ఏం చేశామనే కోణంలో చర్చ ఉంటుందా? లేదా? అనేదీ పరిశీలన చేయాలి. సమావేశానికి మీడియాను కూడా అనుమతించడం లేదు. అక్కడ ఏం జరుగుతుందో కూడా బయట ప్రపంచానికి తెలియడం లేదు. సమావేశం ముగిశాక మీడియాకు ఏవో కొన్ని విషయాలు అనుకొని చెబుతున్నారు. అంతా గోప్యంగా సాగుతోంది. ప్రజా సమస్యలపై జరుగుతున్న చర్చలో మీడియా ప్రతినిధులు ఉంటే నష్టమా? అన్నది పాలకులే ఆలోచించాలి. ఇప్పుడు కీలక అంశాల విషయానికి వస్తే మొంథా తుపాను తీవ్రంగా నష్టపరిచింది. రెండు రోజుల్లో కురిసిన భారీ వర్షాలకు సగటున 18.40 సెంటీమీటర్ల వర్షం కురిసింది. అనేక మండలాల్లో 20 నుంచీ 26 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. దీంతో ముంపు సమస్య తీవ్రంగా ముందుకు వచ్చింది. రహదారులు కోతకు గురయ్యాయి. రోడ్లపై నీళ్లు పారాయి. రాకపోకలు స్తంభించాయి. లోతట్టు ప్రాంతాలు నీటిలో తేలాడాయి. వీటిపై తక్షణం అధ్యయనం అవసరం ఉంది. ముంపునకు కారణాలపై పూర్తిస్థాయిలో పరిశీలన చేసి.. భవిష్యత్‌లో పునరావృతం కాకుండా చూడాలి. అందుకు డిఆర్‌సీ కీలక చర్చ సాగాలి. ఒంగోలు పట్టణంలోనే 50 కాలనీలకుపైగా ముంపునకు గురయ్యాయి. రహదారులు చెరువులను తలపించాయి. దీనికి కారణాలపై ఇప్పటికైనా దృష్టి సారించాలి. నీళ్లు పోయే మార్గాలు మూసుకుపోవడం వల్లనే సంతనూతలపాడు, ఒంగోలు నియోజకవర్గాల్లో ఇళ్లు పొలాలు ముంపునకు గురయ్యాయి. ఇక పశ్చిమాన పత్తి, మిర్చి ఇతర పంటలకు భారీ నష్టం జరిగింది. శాఖల పరంగా చూస్తే వ్యవసాయశాఖ పరిధిలో 12,196 హెక్టార్లలో వివిధ పంటలు దెబ్బతిన్నాయి. 16,506 మంది రైతులు బాధితులుగా తేలారు. పత్తి పంటకు భారీనష్టం జరిగింది. ఎకరాకు ప్రాంతాలను బట్టి 50 వేల నుంచీ లక్ష వరకూ పెట్టుబడి పెట్టారు. అంతా నీళ్లపాలైంది. 8087 హెక్టార్లలో పత్తి దెబ్బతిన్నది. ఇక రహదారులు ఈసారి బాగా దెబ్బతిన్నాయి. జాతీయ రహదారులపై కూడా గుంటలు పడ్డాయి. వాటిని ▶ 2లో

న్యూయార్క్ మేయర్ గెలుపు..
ప్రత్యామ్నాయ విధానానికి మలుపు

మమ్దాని అభినందన కార్యక్రమంలో సిపిఎం నేతలు

అభినందన కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం నాయకులు, కార్యకర్తలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రపంచ ఆర్థిక రాజధాని న్యూయార్క్ నగర మేయర్‌గా సోషలిస్టు భావాలున్న జోహ్రాన్ మమ్దాని గెలుపు అమెరికా గడ్డపై ప్రత్యామ్నాయ గళాన్ని ప్రతిబింబిస్తోందని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. నగర కార్యదర్శివర్గ సభ్యులు జి.రమేష్ అధ్యక్షతన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు మాట్లాడుతూ మమ్దాని గెలుపు ప్రపంచంలో అభ్యుదయ, ప్రగతిశీల శక్తులకు నైతిక బలం ఇస్తుందని తెలిపారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు గుండెకాయ వంటి న్యూయార్క్ గడ్డపై ఆయన గెలుపు సామ్రాజ్యవాదులకు గొడ్డలి పెట్టువంటిదన్నారు. ప్రపంచాన్ని శాసిస్తున్న అమెరికా సామ్రాజ్యవాది ట్రంప్, మరో ప్రపంచ కుబేరుడు ఎలన్ మస్క్ మమ్దాని గెలుపుకు ఎన్ని అడ్డంకులు సృష్టించినా, చైనా ఏజెంట్‌గా చిత్రీకరించి విష ప్రచారం చేపట్టినప్పటికీ ఆయన గెలుపును అడ్డుకోలేక పోయారన్నారు. కమ్యూనిస్ట్‌గా ముద్ర వేసి ఆయనను గెలిపిస్తే నిధులు కూడా ఇవ్వబోనని హెచ్చరించారని, అయినప్పటికీ 85 లక్షలుగా ఉన్న న్యూయార్కు ప్రజలు మమ్దానికి బ్రహ్మ రథం పట్టారని పేర్కొన్నారు.

తాను గెలిస్తే న్యూయార్కు ప్రజల సౌకర్యాల కోసం బడా కార్పొరేట్లపై పన్నులు వేస్తానని మమ్దాని బహిరంగంగా ప్రకటించారని, ఇంటి అద్దెలు తగ్గిస్తానని, ఉచిత బస్సు, రైలు రాయితీ, 5 నుంచి 14 సంవత్సరాల పిల్లలకు చైల్డ్ కేర్ వంటి సంక్షేమ పథకాలు ప్రకటించారని, ట్రంప్ భారాలు భరించలేని న్యూయార్క్ ప్రజలు ట్రంప్‌కు బుద్ధి చెప్పినట్లు తెలిపారు. మమ్దాని గెలుపు ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయంశంగా మారిందన్నారు. భారతీయ మూలాలున్న, ముస్లిం సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి గెలుపును అడ్డుకునేందుకు న్యూయార్క్‌లోని ప్రవాస భారతీయులుగా ఉన్న ఆర్‌ఎస్‌ఎస్, కార్పొరేట్ శక్తులు తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ ఆయన గెలుపును అడ్డుకోలేకపోయారని, మతోన్మాదానికి, సామ్రాజ్యవాదానికి, పెట్టుబడిదారి విధానానికి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చిన న్యూయార్క్ ప్రజలకు అభినందనలు చెబుతున్నట్లు ప్రకటించారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి. కొండారెడ్డి మాట్లాడుతూ ట్రంప్ అనుసరిస్తున్న విధానాలకు ఇది చెంపపెట్టని అన్నారు. ప్రపంచంపై భారాలు మోపడం, భారతీయులను నిందించడం వంటి ఘటనలకు వ్యతిరేకంగా ఇది ప్రజలిచ్చిన తీర్పు ▶ 2లో

టంగుటూరులో కార్యకర్తలకు అభివాదం చేస్తున్న నారా లోకేశ్

మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం

2లో ▶

జగన్‌ను కలిసిన బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి

తాడేపల్లిలో గురువారం మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన దర్శి ఎమ్మెల్యే, ప్రకాశం జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

- ప్రజాశక్తి, ఒంగోలు

ఏం చేస్తారో..?

(మొదటిపేజీ తరువాయి)

రోడ్డు వేసిన సంస్థలు మరమ్మతులు చేపట్టాల్సి ఉంది. అయితే ఎక్కడా ఇంకా పనులు చేపట్టలేదు. అన్నిచోట్లా బ్రిడ్జి కింద గుంటలు పడ్డాయి. ఆర్‌అండ్‌బి పరిధిలో ఉన్న రోడ్లన్నీ రూపురేఖలు మారిపోయాయి. బ్రిడ్జిలపైనా గుంటలు పడ్డాయి. ఎవరికీ పట్టడం లేదు. కర్నూలు రోడ్డు పొదిలి వరకూ అస్తవ్యస్తంగా మారింది. గ్రానైట్ ప్రాంతంలో మరీ దారుణంగా మారింది. ఇతర ప్రాంతాల్లో రోడ్లు బాగా దెబ్బతి న్నాయి. ఈ శాఖకు రూ.180.66 కోట్లు నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ రోడ్లు పాడ య్యాయి. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో రూ.70.41 కోట్లు నష్టం జరిగింది. మున్సిపాల్టీల్లో కనీస మౌళిక సదుపాయాలు దెబ్బతినడం, ముంపు సమస్యల వల్ల రూ.10.91 కోట్లు నష్టం జరిగినట్లు అంచనా వేశారు. విద్యుత్ స్తంభాలు, పడిపోవడం, తీగెలు తెగిపోవడం వల్ల ఆ శాఖకూ రూ.3.33 కోట్లు నష్టం జరిగినట్లు తేల్చారు. ఈ డిఆర్‌సి సమావేశంలో తుపాను వల్ల కురిసిన భారీ వర్షాలు, నష్టాలపైనే ప్రధానంగా చర్చ సాగనుంది. మిగతా విషయాలపై చర్చ ఉంటుందా? లేదా? అనేది చూడాలి. వెలిగొండ ప్రాజెక్టు ముందుకు సాగలేదు. మంత్రి నిమ్మల రామానాయుడు గురువారం రాత్రి జిల్లాకు చేరుకుంటారు. శుక్రవారం ఉదయం వెలుగొండ సొరంగా లను సందర్శించనున్నారు. దీనికి నిధులదే పెద్ద సవాలు. సొరంగాల పనులు మిగిలే ఉన్నాయి. వర్షాలకు కాలువలకు గండ్లు పడ్డాయి. మళ్లీ కొత్త సమస్యలు వచ్చిపడ్డాయి. వచ్చే సీజన్‌కు నీళ్లిస్తామని చెప్పిన సిఎం చంద్రబాబు దాన్ని ప్రాధాన్యతలోకి తీసుకోలేదు. పరిశ్రమలు, పెట్టుబడులపై ఉన్న శ్రద్ధ రాష్ట్రంలో రెండో కీలక ప్రాజెక్టుగా ఉన్న వెలిగొండపై కనిపించడం లేదు. ముంపు, పునరావాసం, పరిహారాలు అన్నీ పెండింగులోనే ఉన్నాయి. ఇంకా జిల్లా డెయిరీ విషయం ముందుకు సాగడం లేదు. దాన్ని పునరుద్ధరించే చర్యలు కనిపించడం లేదు. ఇటీవల అసెంబ్లీలో కొన్ని సమస్యలు ప్రస్తావించారు. వాటి పురోగతి ఏమిటన్నదీ స్పష్టత లేదు. పేదల సంక్షేమ పథకాలకు సంబంధించి కొత్తగా పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారు. ఏడాదిన్నర కావస్తోన్న కొత్తగా పెన్షన్ కోసం దరఖాస్తుకు అవకాశం రాలేదు. భర్త చనిపోయిన మహిళలు పెన్షన్ కోసం ఎదురుచూస్తున్నారు. దీనిపై ఎమ్మెల్యేలు గళం విప్పాల్సిన అవసరం ఉంది. టిడ్కో ఇళ్లు అలాగే ఉన్నాయి. ఇళ్ల స్థలాలు, ఇళ్లు ముందుకు సాగడం లేదు. గత ప్రభుత్వ హయాంలో మొదలు పెట్టిన ఇళ్లు సగం కూడా పూర్తవ్వలేదు. వాటిపైనా చర్చ సాగాలి.

రాయల్టీ వసూలుపై 16 మందితో కమిటీ

(మొదటిపేజీ తరువాయి)

అమలవుతున్న రాయల్టీ వసూలు, నూతన రాయల్టీలమై అధ్యయనం చేస్తారు. స్లాబ్ సిస్టం వల్ల ఏర్పడ్డ సమస్యలు, అమలు తీరు పరిశీలిస్తారు. బల్లికురవ ఏరియా గ్రానైట్ సీనరేజీపై అధ్యయనం చేస్తారు. యజమానులు వారు ఎదుర్కొంటున్న సమస్యలు, ఏ ఎమ్ ఆర్ వచ్చాక ఏర్పడ్డ సంక్షోభం క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు నిర్ణయాన్ని వారం రోజులు లోపు నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాల్సి ఉంటుంది. ఈ నెల నాలుగో తేదీన విజయవాడలో మైనింగ్ అధికారులు, రాష్ట్ర మైనింగ్ మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో జరిగిన మంత్రులు, ఫ్యాక్టరీ అసోసియేషన్ నాయకులు, ఏ ఎన్ఆర్ ప్రతినిధులతో జరిగిన సమావేశంలో కమిటీ వేయా లని నిర్ణయించిన సంగతి పాఠకులకు తెలిసిందే. ఈ నేపథ్యంలో కమిటీ శుక్రవారం నుంచి వారం రోజుల్లోగా క్షేత్ర స్థాయిలో పర్యటించి నివేదికను అందజేయాల్సి ఉంటుంది.

న్యూయార్క్ మేయర్ గెలుపు..
ప్రత్యామ్నాయ విధానానికి మలుపు..

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రపంచం దృష్టిలో మేయర్ ఎన్నిక చిన్న విషయం అయినప్పటికీ, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు గుండె వంటి న్యూయార్క్ గడ్డపై సోషలిస్టు గెలుపు ప్రపంచ సామ్రాజ్యవాదానికి గొడ్డలిపెట్టు వంటిదన్నారు. మమ్దాని గెలుపుకు దోహద పడిన న్యూయార్క్ ప్రజలకు నేతలు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జాలా అంజయ్య, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పమిడి వెంకటరావు, కాలం సుబ్బారావు, బి.రఘురామ్, వి.బాలకోటయ్య, కె.రమాదేవి, ఉబ్బా ఆదిలక్ష్మి, నాయకులు జి శ్రీనివాసులు, నెరుసుల వెంకటేశ్వర్లు, టి మహేష్, సిహెచ్ వినోద్, కె ఎఫ్ బాబు, జి ఆదిలక్ష్మి, జి శేషయ్య, సిహెచ్ రాంబాబు, బివి రావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్‌కి ఘన స్వాగతం

ప్రజాశక్తి-టంగుటూరు

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటి-విద్యాశాఖ మంత్రి మంత్రి నారా లోకేష్‌కు టంగుటూరు టోల్ ప్లాజా వద్ద మార్కెట్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్‌లు ఘనంగా స్వాగతం పలికారు. కొండపి నియోజకవర్గ ప్రజలు భారీగా స్వాగత కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వాగతం పలికిన వారిలో టంగుటూరు టిడిపి అధ్యక్షులు చదలవాడ చంద్రశేఖర్, పారిశ్రామికవేత్త బెల్లం జయంత్‌బాబు, జరుగుమల్లి టిడిపి అధ్యక్షులు పోకూరి రవీంద్రబాబు, టిడిపి సీనియర్ నాయకులు పోటు శ్రీనివాస మురళి, బోడపాటి అంజిబాబు, మక్కెన వెంకటరావు, కాకుమాని శ్రీకాంత్, కొమ్మినేని వెంకటరావు పాల్గొన్నారు

మంగలివాగు మీద బ్రిడ్జి నిర్మాంచాలని వినతి

టంగుటూరు-పొందూరు గ్రామాల మధ్యలో మంగలి వాగుపై బ్రిడ్జి నిర్మించాలని రాష్ట్ర ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కి పొందూరు గ్రామ నాయకులు వినతిపత్రం అందజేశారు. అనేక దశాబ్దాలుగా పొందూరు-యం.నిడమాలూరు గ్రామాల మధ్య ఆర్అండ్‌బి రోడ్డులో ఉన్న మంగలి వాగు మీద బ్రిడ్జి లేనందున చిన్నపాటి వర్షం పడినా రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని పొందూరు గ్రామ నాయకులు మేరువ ఆనందరావు మంత్రి లోకేష్‌కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇటీవల మొంథా తుఫాను కారణంగా వారం రోజులు పాటు గ్రామం జలదిగ్బంధంలో ఉందన్నారు. ఈ రెండు గ్రామాల మధ్య రాకపోకలు లేక ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బ్రతికామన్నారు. ఈ బ్రిడ్జి విషయమై మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామికి, మార్కెట్ బోర్డు చైర్మెన్ దామచర్ల సత్య దృష్టికి తీసుకుపోగా వారు ఆర్అండ్‌బి అధికారులచే అంచనాలు వేయించి నిధులు మంజూరుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు.

వినతిపత్రం అందజేసిన గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్స్

మంత్రి నారా లోకేష్‌కు గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మార్కెట్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్‌ల ద్వారా తమ సమస్యల వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు కాత్రగడ్డ రమణయ్య, లగడపాటి శ్రీనివాసరావు, భవాని ప్రసాదు, ఆళ్ల రవి, ఎస్.కె అహ్మద్ బాషా, ఎస్ కె అప్సలేహ, ఎస్.కె రఫీ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం పాకల గ్రామంలో ఇటీవల ఆటో బోల్తా పడి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రేవు రాజేష్ కుటుంబానికి పాకల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీ కింద రూ.20 లక్షల చెక్కును అందజేశారు. కందుకూరు రీజనల్ మేనేజర్ అప్పలరాజు, పాకల బ్యాంకు మేనేజర్ చిన్న సోమయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్న వయసులోనే రాజేష్ మృతి చెందడం బాధాకరమన్నారు. అతను కట్టిన వెయ్యి రూపాయలు ప్రమాద బీమా వలన రూ.20 లక్షలు వారి కుటుంబ సభ్యులకు అందజేశామని, అదే విధంగా ప్రతి ఒక్కరూ ప్రమాద బీమా కలిగి ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాకల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్యాష్ ఇన్‌చార్జి శ్రీకాంత్, సీనియర్ అసిస్టెంట్ హారిక, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

కామ్రేడ్ మిడసల వెంకటసుబ్బయ్యకు నివాళి

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని పేర్నమిట్టకు చెందిన భారత కమ్యూనిస్టు పార్టీ (సీపిఐ) నాయకుడు, శాంతినగర్ కాలనీ నిర్మాణకర్త కామ్రేడ్ మిడసల వెంకటసుబ్బయ్య 23వ వర్ధంతి పేర్నమిట్ట శాంతినగర్‌లో గురువారంనాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతినగర్‌లోని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు సీపీఐ నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ మిడసల వెంకట సుబ్బయ్య కమ్యూనిస్ట్ పార్టీకి చేసిన సేవలు వెలకట్టలేనివని, శాంతినగర్ కాలనీ ఏర్పాటులో ఎన్నో వడిదుడుకులు వచ్చినా, ఎదురొడ్డి నిలిచి శాంతినగర్ కాలనీ నిర్మాణం చేపట్టిన నాయకుడు కామ్రేడ్ మిడసల వెంకటసుబ్బయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పేర్నమిట్ట శాంతినగర్ సీపీఐ కార్యదర్శి పైడి రమేష్, సహాయ కార్యదర్శి మిడసల ఫణీంద్ర, సరళాదేవి నగర్ కార్యదర్శి కైలా అజయ్, నాగినేని నరసింహారావు మెమోరియల్ అసోసియేషన్ కార్యదర్శి మిడసల మల్లికార్జున రావు తదితరులు పాల్గొని విప్లవ జోహార్లతో నివాళులు అర్పించారు.

నివాళులర్పిస్తున్న నాయకులు

ఎమ్మెల్యే బిఎన్‌ను పరామర్శిస్తున్న ఎంపీ మాగుంట

ఎమ్మెల్యేకు విజయ్‌కుమార్‌కు ఎంపీ మాగుంట పరామర్శ

ప్రజాశక్తి-సంతనూతలపాడు

ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్ కార్యాలయంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి తదితరులు సంతనూతలపాడు శాసన సభ్యులు విజయ్ కుమార్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ఎమ్మెల్యే విజయ్ కుమార్ స్వల్ప అస్వస్థతకు గురి కావడంతో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆయ నాబత్తిన ఘనశ్యాం, బెల్లం సత్యనారాయణ, కండే శ్రీనివాసులు, కుప్పా రంగసాయి, అయ్యన్న, తదితరులు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి వెంట ఉన్నారు.

బ్యాంకు సేవలపై అవగాహన

ప్రజాశక్తి-తాళ్లూరు : సహకార సంఘాల ద్వారా బ్యాంకుల్లో రైతులు పొదుపు చేసుకోవాలని మండలంలోని మన్నేపల్లి సహకార సొసైటీ బ్యాంక్ మేనేజర్ మాధవరావు అన్నారు. గురువారం మన్నేపల్లిలో రైతు లకు కళాజాత ద్వారా అవగామన కల్పించారు. సహకార సంఘం చైర్ పర్సన్ గొంది రమణారెడ్డి (సమర) మాట్లాడుతూ రైతులు సహకార సంఘాలలో లోన్లు పొందేందుకు మంచి అవకాశం ఉన్నారు. ఈ కార్యక్ర మంలో సూపర్‌వైజర్ శ్రీనివాసరావు, కళాజాత బృందం పాల్గొన్నారు.

నాటక రచయిత ఆశీర్వాదంకు నివాళి

ప్రజాశక్తి-సంతనూతలపాడు : మండలంలోని ఎండ్లూరు క్రిస్టియన్ పాలెంనకు చెందిన ప్రముఖ నాటక రచయిత, దర్శకులు, బిరుదుల ఆశీర్వాదం సంతాపసభ గురువారం జరిగింది. ఈ సభలో పలువురు పాల్గొని ఆశీర్వాదం చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. సంతాప సభకు కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆట్లూరి రాఘవులు అధ్యక్షత వహించారు. బహుజన రచయితల వేదిక జిల్లా మాజీ కార్యదర్శి ఆట్లూరి రామారావు మాట్లాడుతూ ఆశీర్వాదం మృతి తీరని లోటన్నారు. బిరుదల వెంకట్రావు, ఆట్లూరి సుధాకరరావు, పల్లెపాటి సుబ్బారావు, వంకాయలపాటి సుబ్బారావు పాల్గొన్నారు.

పొగాకు బేళ్ల అమ్మకం

ప్రజాశక్తి-టంగుటూరు : టంగుటూరు పొగాకు వేలం కేంద్రంలో గురువారం 249 బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. టంగుటూరు వేలం కేంద్రానికి పొందూరు క్లస్టర్ పరిధిలోని రైతులు 1116 బేళ్లను అమ్మకా నికి తీసుకు వచ్చారు, అందులో 867 బేళ్ళు అమ్ముడు పోయాయి. వివిధ కారణాలతో 249 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.362, అత్యల్ప ధర రూ. 60, సరాసరి ధర రూ.185.37 పలికింది.

CHANGE OF NAME

I, KAREDDY VENKATESWARA REDDY S/O RAMIREDDY KAREDDY, aged about 46 years, Cultivation, Resident of H.No. 8-17-17c-2b, Pamulapalli Road, Giddalur Town, Giddalur Mandal, Prakasam District, Andhra Pradesh State - 523357 do hereby solemnly affirm and state on oath as follows, have changed my daughter name from KAREDDY MOKSHA SRI MANVITHA to KAREDDY MOKSHASRI MANVITHA as per her civil documents, vide Affidavit dated 03-11-2025 before PARADESI NIRANJAN KUMAR Advocate and Notary, Giddalur, Prakasam District. Andhra Pradesh.

మహారాజశ్రీ DEPUTY REGISTRAR OF CHITS ONGOLE
A.R.C. NO 38/2025

CCKR. Chits &Finance (P) LTD.... Ongole (వాది తరుపున Asst Manager, Y Ramana Reddy) ..... వాది.

వర్సెస్

Sri Ram Satyanarayana & 6Others .... ప్రతివాదులు

దావా సమన్లు

To

OPP 1) Sri Ram Satyanarayana S/o Velugonda Ramaiah R/O Flot NO:307,Sai Pradeep Apertment, Podoli Road,Darsi (PO &MD) Prakasam District.

OPP 2) Yadama Venkata Rangaiah S/o Rangaiah,VRO Tahsildar Office, Donakonda (PO &MD)Prakasam District

OPP 3) Pydipogu Lakshamaiah, S/o Chenchu Ramaiah Trake Maintainer-II O/O SSE/ PWAY/ MRK SC Railway, Markapuram (PO &MD),Prakasam District

OPP 7) Shi Ram Padma W/o Satyanarayana, R/O Flat NO : 307, Sai Pradeep apartment podili road, Darsi (PO &MD), Prakasam District

పై నంబరు దావా యందు నీకు CHIT REGISTRAR గారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున CHIT REGISTRAR గారు మీకు పేపర్ ప్రకటన ద్వారా సమన్లు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చినారు . కావున మీ యొక్క హాజరు నిమిత్తం తేది. 25-11-2025 నకు వాయిదా అయి ఉన్నది కనుక ఆ రోజు ఉదయం 10:30 కి మీరు స్వయంగా వచ్చి CHIT REGISTRAR గారి ఎదుట మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల వ్రాతపూర్వకంగా తెలియజేయలేని యెడల మీకు పరోక్షముగా తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది

వాయిదా తేది : 25-11-2025

Order by
DEPUTY REGISTRAR OF CHITS ONGOLE

మహారాజశ్రీ గూడూరు 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

I.A. NO. 523 / 2024, I.A. NO. 190 / 2016
O.S. NO. 277 / 2014

Gunda Venkata Krishna Rao (died) and 5 others ...Petitioner/ Petitioners
Vs
Sannikanti Ramanamma and 2 others ...Respondent/Respondents

To, Munagala Vijaya Lakshmi, W/o Naga bhushanam, R/o Thallur Village & Mandal, Prakasam District.

పై నెంబరులోని పిటిషనర్స్ NO.2 to 6 ను 1వ పిటిషనరు అయిన Gunda Venkata Krishna Rao వారసులుగా చేర్చమని కోరుచూ పై నెంబరు పిటిషన్ దాఖలు చేసినందున 3వ రెస్పాండెంట్ నోటీసుకు గాను తేది.25-11-2025న వాయిదా వేసియున్నారు. కావున పై పిటిషన్ విషయమై మీకు (3వ రెస్పాండెంటు)కు ఎలాంటి ఆక్షేపణలు ఉన్నయెడల పై కోర్టు ఎదుట పై తేదిన ఉదయం 10.30 గంటలకు హాజరై తెలుపుకోవలసినది. లేనియెడల సదరు విషయమై నీపరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియ జేయడమైనది.

ఇట్లు
వై. అరవింద్,
పిటిషనర్స్ తరపున న్యాయవాది, గూడూరు.

ప్రాణాలు తీసిన అతివేగం

బైకును లారీ ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి

బాపట్ల గడియారం స్తంభం సెంటర్లో ఘటన

ప్రజాశక్తి-బాపట్ల

బైకును లారీ ఢీకొన్న ఘటనలో ఇద్దరు యువకులు దుర్మరణం పాలయ్యారు. ఈ సంఘటన బాపట్ల గడియార స్తంభం సెంటర్ జిబిసి రోడ్డుపై గురువారం తెల్లవారుజామున జరిగింది. పట్టణ సీఐ రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరుకు చెందిన ఆరుగురు యువకులు మూడు మోటారు సైకిళ్లపై గురువారం అర్ధరాత్రి బాపట్లకు వచ్చారు. వారంతా సూర్యలంక బీచ్‌కి వెళ్లగా అర్ధరాత్రి పోలీసులు అనుమతించకపోవడంతో తిరిగి బాపట్ల పట్టణానికి వచ్చారు. ఈ క్రమంలో చీరాల వైపు నుంచి బాపట్ల పాత బస్టాండ్ వైపునకు వెళుతున్న లారీ వెనక టైర్లను బలంగా ఢీకొట్టడంతో షేక్ రిజ్వాన్(18), చింతల నాని(21) అక్కడికక్కడే మృతి చెందారు. వీరి వెనక రెండు ద్విచక్ర వాహనాలపై వస్తున్న మరో నలుగురు స్నేహితులు ప్రమాదం జరిగిన స్థలంలో బోరును విలపిస్తూ ఆసుపత్రికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. సిఐ రాంబాబు మృతదేహాలను బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. వారిలో గుంటూరు కొరిటిపాడు ప్రాంతానికి చెందిన షేక్ రిజ్వాన్ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. మరో యువకుడు చింతల నాని గుంటూరు నగరంలోని వస్త్ర దుకాణంలో గుమస్తాగా పనిచేస్తున్నాడు. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. యువకులు అతివేగంగా ప్రయాణించడంతో ప్రమాదం జరిగి యువకులు ప్రాణాలు కోల్పోయారన్నారు.

ఘటనాస్థలంలో పడి వున్న మృతదేహాలు

చెరువులో పడి బాలుడు మృతి

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

చెరువులో పడి బాలుడు మృతి చెందిన సంఘటన మండలంలోని ఈదుమూడి గ్రామంలో జరిగింది. తల్లిదండ్రులు, బందువులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన కఠారి అఖిల్ (11) బుధవారం మధ్యాహ్నం ఆడుకోవడానికి ఇంటి నుంచి వెళ్లి రాత్రి అయినా తిరిగి రాకపోవడంతో వెదుకులాట ప్రారంభించారు. ఎక్కడా బాలుడి జాడ కనిపించలేదు. తిరిగి గురువారం ఉదయం 10 గంటల ప్రాంతంలో చెరువులో శవమై కనిపించడంతో తల్లిదండ్రులు, బంధువులు బోరున విలపించారు

చెరువులో బాలుడి మృతదేహం

నిందితుడికి జైలుశిక్ష

ప్రజాశక్తి-అర్ధవీడు

మండల పరిధిలోని పాపినేనిపల్లి గ్రామానికి చెందిన మల్ల వెంకటేశ్వర్లు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో అరెస్టు చేసినట్లు ఎస్ఐ నాంచారయ్య తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి గిద్దలూరు కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి భరత్ చంద్ర నిందితుడు వెంకటేశ్వర్లుకు 19 రోజుల జైలు శిక్ష మరియు రూ.10 వేలు జరిమానా విధించారు.

బడుగులేరు ఎస్సీ కాలనీలో ప్రబలిన కామెర్లు

పభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న విద్యార్థులు

చిన్నారులను పరామర్శించిన ఎమ్మెల్యే ఉగ్ర, అధికారులు

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మండలంలోని బడుగులేరు ఎస్సీ కాలనీలో కామెర్ల వ్యాధి ప్రబలిన ఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. కాలనీకి చెందిన విద్యార్థులు తరుణ్, జయకుమార్, రాణి, రేచల్, అజయ్, జగన్, బ్లెస్సీలు వైద్య పరీక్షల కోసం కనిగిరి ప్రభుత్వ వైద్యశాలకు రావడంతో విషయం వెలుగులోకి వచ్చింది. గత పది రోజులుగా కడుపు నొప్పి, జ్వరంతో విద్యార్థులు బాధపడుతున్నారు. స్థానికంగా, ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్స పొందినప్పటికీ తగ్గకపోవడంతో ప్రభుత్వ వైద్యశాలకు వచ్చారు. అక్కడ చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించగా కామెర్ల లక్షణాలు బయపడ్డాయి. వారికి అవసరమైన చికిత్సను వైద్యులు అందించారు.

విద్యార్థులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర దంపతులు

పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర దంపతులు

కనిగిరి ప్రభుత్వ వైద్యశాలలో విద్యార్థులు కామెర్లతో చికిత్స పొందుతున్నారనే విషయం తెలుసుకున్న కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆయన సతీమణి ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ కవితలు వైద్యశాలకు చేరుకొని చిన్నారులను పరీక్షించి వారికి అవసరమైన వైద్య సేవలను అందించాలని వైద్యశాల అధికారులకు సూచించారు. అధికారులతో కలిసి బడుగులేరు ఎస్సీ కాలనీని సందర్శించారు. విద్యార్థులకు కామెర్లు రావడానికి గల కారణాలను విచారించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. బోరు వద్ద పారిశుద్ధ్యం లోపించడం వలన నీరు కలుషితమై చిన్నారులు వ్యాధుల బారిన పడ్డారని గుర్తించి ఆ బోరును సీజ్ చేయించారు. 15 రోజులపాటు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. బోర్ నీటి శాంపిల్స్‌ను ఆర్డబ్ల్యూఎస్, హెల్త్ డిపార్ట్మెంట్ల అధికారులు తీసి పరీక్షలకు పంపించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి, డిఎంఅండ్‌హెచ్ఓ టి.వెంకటేశ్వర్లు, ఆర్డబ్ల్యూఎస్ డీఈ విశ్వనాథరెడ్డి, డీఈవో ఏ.కిరణ్ కుమార్ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదానికి గురైన కారు

కారు బోల్తా పడి వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-సిఎస్‌పురం

రోడ్డుపై అడ్డుగా ఉన్న గేదెను తప్పించపోయి ప్రమాదవశాత్తు కారు బోల్తా పడిన ఘటనలు ఓ వ్యక్తికి గాయాలైన సంఘటన మండలంలోని చిన్నపనాయనపల్లిలో జరిగింది. జక్కా నరసయ్య తన కారులో గురువారం తెల్లవారుజామున హైదరాబాదు వెళుతుండగా మండలంలోని కొండబోయినపల్లి గ్రామ వద్ద రోడ్డుకు గేదె అడ్డు రావడంతో తప్పించిపోయి ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న పూరిగుడిసెను ఢీకొట్టాడు. ఈ ఘటనలో నరసయ్యకు కాళ్లకు తీవ్ర గాయాలు కావడంతో ఒంగోలు వైద్యశాలకు తరలించారు.

రాంనగర్‌లో సైకిల్ చోరీ

ప్రజాశక్తి-ఒంగోలు

ఒంగోలు రాంనగర్ 9వలైన్‌లో పట్టపగలే సైకిల్ చోరీకి గురైంది. సయ్యద్ మన్సూర్ ఖాద్రీ కుమారుడు అవేజ్ తన సైకిల్‌ను ఇంటి ముందు ఉంచాడు. గుర్తుతెలియని వ్యక్తి సైకిల్ అపహరించాడు.చోరీకి గురైన సైకిల్ విలువ రూ.2.500 ఉంటుదని బాధితులు తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తి సైకిల్ తీసుకెళ్తున్న దృశ్యం సిసి కెమెరాలో నమోదయింది.

సైకిల్ తీసుకెళ్తున్న వ్యక్తి

డయాలిసిస్ భవన నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న డయాలిసిస్ భవనం పనుల పురోగతిని గురువారం శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత ఇంజనీరింగ్ విభాగాధికారులు, ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటసుబ్బయ్యతో కలిసి పనుల నాణ్యత, నిర్మాణ వేగంపై సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అధునాతన వైద్య సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. డయాలిసిస్ భవనం నిర్మాణం పూర్తయిన తర్వాత మూత్రపిండ సంబంధిత రోగులకు ఎంతో ఉపశమనం లభిస్తుందన్నారు.

పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర

వినతిపత్రం అందజేస్తున్న దళితసేన నాయకులు

నిందితుడిని అరెస్టు చేయాలని వినతి

ప్రజాశక్తి-దర్శి

బండ్లమూడి గ్రామంలో దళితులపై దాడిచేసిన నిందితుడిని అరెస్టు చేయాలని కోరుతూ దళిత సేన నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో డీఎస్పీ లక్ష్మీనారాయణ కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళితసేన నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గర్నెపూడి ప్రేమ్‌కుమార్, రాచపూడి మోషే మాట్లాడుతూ ప్రభుత్వాల మారుతున్నా దళితులపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. బండ్లమూడి గ్రామంలో మాదిగలపై దాడి జరిగి నాలుగు రోజులవుతున్నా ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి చర్య తీసుకోలేదన్నారు. బాధితులకు రక్షణ కల్పించాలని, దాడి చేసిన నిందితుడిని అరెస్టు చేయాలని, ప్రభుత్వం తక్షణమే సహాయం అందించాలని, జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సు మేరకు కలెక్టర్, ఎస్పీ ఆ గ్రామాన్ని సందర్శించి బాధితులకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు దొంతులూరి కోటేష్, పాలిపోగు వెంకట్రావు, గంగవరపు బాబు, టైసన్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కండువా కప్పి టిడిపిలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

ప్రజాశక్తి-వెలిగండ్ల

రాష్ట్రంలో, నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై వైసిపిని వీడి టిడిపిలో చేరుతున్నారని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మండలంలోని రాళ్ళపల్లి పంచాయతీలోని పూలిగుంట్లలో 20 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరారు. గురువారం వీరిని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొడ్డ వెంకట సుబ్బారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొనతం బాల సుబ్బారెడ్డి, కర్నాటి భాస్కర్ రెడ్డి, కేసరి రమణారెడ్డి, ముక్కు వెంకటేశ్వర్లు, మోటార్తి సుబ్బారెడ్డి, మీనిగ కాశయ్య, ముక్కు వెంకటేశ్వర రెడ్డి, నలబోతుల నాగరాజు, దొడ్డ సురేష్ రెడ్డి, అక్కి శ్రీనివాసరెడ్డి, రావి గురుస్వామి పాల్గొన్నారు.

అభివృద్ధిలో కనిగిరి డివిజన్ ముందుండాలి

జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి పట్టణంలోని షాదీ ఖానాలో గురువారం డివిజన్ స్థాయిలో ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులతో అభివృద్ధిపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా పంచాయతీ అధికారి ఎం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో కనిగిరి డివిజన్ అభివృద్ధిలో ముందు ఉండాలని సూచించారు. గ్రామాలలో పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. పన్నులను వేగవంతంగా వసూలు చేస్తూ గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జడ్పీ సీఈవో పి.చిరంజీవి మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంతోపాటు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని సూచించారు. డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ కే.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రజలకు అందించేందుకు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని సూచించారు.

మాట్లాడుతున్న డీపీవో వెంకటేశ్వరరావు

వైద్య కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 9న సదస్సు

మాట్లాడుతున్న సిహెచ్ గంగయ్య, వి లక్ష్మణరెడ్డి, కె వినయ్‌కుమార్

ప్రజాశక్తి - బాపట్ల

వైద్య కళాశాలలు కార్పోరేట్ శక్తులకు అప్పగిస్తే పేదలకు వైద్య విద్య తోపాటు వైద్యం అందుబాటులో ఉండదని, ప్రభుత్వ వైద్య కళాశాలల పరిరక్షణ కమిటి కో కన్వీనర్లు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, కొరివి వినయ్ కుమార్ అన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్‌లో గురువారం జరిగిన సదస్సులో మాట్లాడారు. పిపి పద్ధతిలో ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణం, నిర్వహణతో వైద్య విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అమలు కావని అన్నారు. ఈ విధానంతో ప్రభుత్వం సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తుందని అన్నారు. గత 17 నెలలుగా కూటమి ప్రభుత్వం అభివృద్ధి పేరుతో రూ.వేల కోట్ల విలువైన భూములను కార్పోరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తూ మరొకవైపు 10 ప్రభుత్వ వైద్య కళాశాలలకు అనుబంధంగా 10 ప్రభుత్వ ఆసుపత్రులకు కేవలం రూ.5 వేల కోట్లు చెల్లించలేని దీన స్థితిలో ప్రభుత్వం ఉందని చెప్పడాన్ని ఎద్దేవా చేశారు. ఏడాదికి రూ.9 లక్షల కోట్ల లాభాన్ని ఆర్జించే గూగుల్ సంస్థకు రూ.22 వేల కోట్ల రాయితీలతో స్వాగతం పలికారని గుర్తు చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలల పట్ల ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. వైద్య కళాశాలలు ప్రైవేట్ పరం చేస్తే నిరుపేదలు ఉచిత వైద్యానికి దూరమవుతారని అన్నారు. ఇదే విధానం కొనసాగితే ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేయించుకోలేక పేదలు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని అన్నారు. వైద్య కళాశాలలు ప్రైవేటుపరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 9న స్థానిక ఎన్‌జిఒ భవనంలో వామపక్షాలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలతో జరిగే సదస్సులో సిపిఎం కేంద్ర కమిటి సభ్యురాలు డి రమాదేవి, ఇతర పార్టీల ప్రజా సంఘాల నాయకులు పాల్గొంటారని తెలిపారు. పెద్ద సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సమాజ్ వాది పార్టీ అధ్యక్షులు మేధా శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దోనెపూడి దేవరాజు, సిఐటియు నాయకులు సిహెచ్ మజుందార్, కాంగ్రెస్ నాయకులు శీలం సాగర్, ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి పిసి సాయిబాబు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న చైర్మన్ మించాల సాంబశివరావు

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు అన్నారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సిసి రోడ్ల శంకుస్థాపనకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసన సభ్యులు ఎంఎం కొండయ్య ఆదేశాల మేరకు పట్టణంలో అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఆయా వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించారు. 31వ వార్డులో సీసీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణ పనులు, 12వ వార్డులో వేమా ఫ్యాషన్ ఎదురుగా జరుగుతున్న డ్రెయిన్ పనులు, 26, 32వ వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. కూటమి ప్రభుత్వం పట్టణ అభివృద్ధికి పెద్ద పిర వేసిందని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రతి వార్డులో అవసరమైన రోడ్లు, డ్రెయిన్‌లు, మౌలిక సదుపాయాలు క్రమంగా పూర్తి చేస్తామని తెలిపారు. ప్రజల సౌకర్యమే తమకు ప్రథమ ప్రాధాన్యతని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో మున్సిపల్ డిఈ రఘురామ్, ఎఇ రవికుమార్, టిపిఓ కె శ్రీనివాసరావు, కౌన్సిలర్లు విజయ్ శోభనరెడ్డి, గొట్టిపాటి ఎబినెజర్, కాంట్రాక్టర్‌లు, సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

జోహరాన్ గెలుపు పట్ల విజయోత్సవం

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

ప్రజాశక్తి - బాపట్ల

అమెరికా న్యూయార్క్ నగర మేయర్ ఎన్నికల్లో డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి, వామపక్ష వాదైన జోహరాన్ మమ్దర్ పెద్ద మెజార్టీతో గెలుపొందటం సిపిఎం స్వాగతిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య అన్నారు. జోహరాన్ గెలుపునకు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో పట్టణం లో విజయోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ అమెరికా విధానాలు, ట్రంప్ సుంకాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న వలస దేశాల ప్రజలకు ఊరటని అన్నారు. అమెరికా గడ్డపై నిలబడి ట్రంపును వ్యతిరేకించే అభ్యర్థి గెలవడం ట్రంపు విధానాలకు చెంపపెట్టని అన్నారు. ట్రంపు కుతంత్రాలు, ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసి నిధులు ఇవ్వమని బెదిరించినా కార్మిక వర్గం, మధ్యతరగతి నిలబడి జోహరాన్‌ను గెలిపించడం అపూర్వమని అన్నారు. అందుకు సిపిఎం హర్షం వ్యక్తం చేస్తుందని అన్నారు. న్యూయార్క్ ప్రజానీకాన్ని సిపిఎం అభినందిస్తుందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అమెరికన్ సామ్రాజవాదానికి, అమెరికా సుంకాలను వ్యతిరేకిస్తున్న శక్తులు, వ్యక్తులకు ఇది పెద్ద భరోసా అని అన్నారు. సామ్రాజ్యవాదం నశించాలని, సోషలిజం అజేయమని, స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల కోసం జరుగుతున్న పోరాటం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. కార్యక్రమం లో సిపిఎం నాయకులు టి కృష్ణమోహన్, సిహెచ్ మజుందార్, పి కొండయ్య, నూతలపాటి కోటేశ్వరరావు, కె నాగేశ్వరరావు, తిరుమల, కె శరత్, టి సుభాషిణి, బుర్రి ఆంజనేయులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన తుమ్మ ఉమాహర్షిత

అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి - చెరుకుపల్లి

స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థిని తుమ్మ ఉమా హర్షిత రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైంది. గుంటూరులో నిర్వహించిన పోటీల్లో అండర్ 17 రన్నింగ్ రేస్ విభాగంలో ద్వితీయ స్థానం, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం కాటూరి లక్ష్మీనారాయణ తెలిపారు. ఎంపికైన విద్యార్థిని త్వరలో నరసరావుపేటలో నిర్వహించే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థిని, పిఇటి, ఉపాధ్యాయులను అభినందించారు.

రైతు సేవా కేంద్రానికి ఫ్రిజ్ బహుకరిస్తున్న దృశ్యం

రైతు సేవా కేంద్రానికి ఫ్రిజ్ బహూకరణ

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని కొండమూరులోని రైతు సేవా కేంద్రానికి ఎన్నారై బొగ్గవరపు శ్రీనివాసరావు గురువారం ఫ్రిజ్ బహూకరించారు. రూ.17 వేల విలువైన ఫ్రిజ్ ముప్పవరం పశు వైద్యాధికారి రాంబాబుకు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్, వెటర్నరీ సహాయకులు ఏలియా, రైతులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కారానికి ప్రతిపాదనలు

మాట్లాడుతున్న మహేంద్రనాద్

ప్రజాశక్తి - వేటపాలెం

ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య ఆదేశాలతో పంచాయతీలో గత రెండు దశాబ్దాలుగా డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులకు స్వస్తి పలికే దిశగా చర్యలు ప్రారంభించారు. ప్రతి వర్షాకాలం గ్రామంలో వర్షపు నీళ్ల వెళ్లే మార్గం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం మొదలైతే కాలువలు మురుగునీటితో నిండి రోడ్లు చెరువుల్లా మారి ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ సమస్య పరిష్కరించాలన్న సంకల్పంతో ప్రత్యేక దృష్టి సారించినట్లు చెబుతున్నారు. టిడిపి అధికార ప్రతినిధి మహేంద్రనాథ్ పంచాయతీ అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామంలో డ్రైనేజీ కాల్వల నిర్మాణం, కొత్త కాలువల నిర్మాణం, నీటి నిల్వ ప్రాంతాల గుర్తింపు, మురుగునీటి పారుదలకు సాంకేతిక ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చిన పిర్యాదులు, సాంకేతిక సలహాలు, స్థానిక సమస్యలపై సమగ్ర అవగాహన కలిగి అవసరమైన బడ్జెట్ ప్రతిపాదనలు త్వరలో సమర్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓ రాజేష్, పంచాయతీ కార్యదర్శి సురేంద్ర, ఆర్డబ్ల్యూసీఈ అధికారి నక్కల నాగరాజు, బాలకృష్ణ, నాగు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న కళాకారులు

సహకార బ్యాంకు సేవలపై కళాజాతా

ప్రజాశక్తి - కారంచేడు

సహకార బ్యాంకు ప్రజలకు అందిస్తున్న సేవలపై అవగాహన కల్పిస్తూ కళాజాతా మండలంలో గురువారం నిర్వహించారు. ఒంగోలు ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ చైర్మన్ కె సీతారామయ్య, సీఈఒ డివి శర్మ ఆదేశాలతో నాబార్డ్ ఆర్థిక సౌజన్యంతో బ్యాంక్ అందిస్తున్న సేవలపై మండలంలోని స్వర్ణ, కొడవలివారిపాలెంలో అవగాహన కల్పించారు. ఆర్థిక అక్షరాస్యతపైన కళాజాత కళాకారులు సహకార కేంద్ర బ్యాంకు ప్రజలకు అందిస్తున్న సేవలు గురించి, సేవింగ్ అకౌంట్స్, గోల్డ్ లోన్స్, వ్యవసాయ రుణాలు, లాకర్ సదుపాయం, ఇతర రుణసదుపాయాలు పాటలు, కళారూపాల ద్వారా వివరించారు. బ్రాంచ్ మేనేజర్, సొసైటీ సిబ్బంది, కీర్తన కల్చరల్ సొసైటీ కళాకారులచే కళాజాత నిర్వహించారు. కార్యక్రమంలో కళాకారులు ఎడవల్లి వీరయ్య, ఎడవల్లి నాగేంద్ర పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎఒ వి రమేష్‌బాబు

డ్రోన్ నిర్వహణపై రైతులకు శిక్షణ

ప్రజాశక్తి - నగరం

మండలంలోని పూడివాడలో గుంటూరు ఆత్మ సౌజన్యంతో డ్రోన్ ప్రదర్శన, పిచికారీ చేసే విధానం గురించి ఎఒ వి రమేష్ బాబు రైతులకు వివరించారు. దీనివలన తక్కువ సమయం, తక్కువ ఖర్చు, తక్కువ నీటితో ఒకేసారి పంటలకు పురుగు మందులు పిచికారి చేసుకోవచ్చని అన్నారు. దీని పనితనం కూడా మామూలు స్ప్రేయర్ కంటే సన్నగా పడటం వలన అధికంగా ఉంటుందని తెలిపారు. రైతులు ఎవరైనా దీనితో పిచికారీ చేపించుకోవాలని అనుకున్న వారు ఎఒను కలవాలని కోరారు. రైతుల పొలాల్లో అక్కడక్కడ పాము పొడ తెగులు కనబడుతుందని తెలిపారు. దీని నివారణకు హెక్సా కొనజోల్ లీటర్ నీటికి 2ఎంఎల్ లేదా ప్రోపీ కొనజోల్ 1ఎంఎల్ చొప్పున పిచికారి చేసుకోవాలని సూచించారు. ఇండియన్ బ్యాంకు మేనేజర్ సుశీల్ కుమార్, టిడిపి నాయకులు కాసాని శ్రీనివాసరావు, ఎఇఒ కె నాగ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

హెల్మెట్‌పై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రవీంద్ర

ప్రజాశక్తి - కర్లపాలెం

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్ఐ రవీంద్ర అన్నారు. ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు స్థానిక కూరగాయల మార్కెట్ వద్ద జాతీయ రహదారిపై ప్రజలు, వాహనదారులకు హెల్మెట్ ధరించడంపై అవగాహన కల్పించారు. సరియైన వాహన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. కారులో ప్రయాణించే వారు సీటు బెల్టు పెట్టుకోవాలని చెప్పారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని చెప్పారు. పరిమిత వేగంతో ప్రయాణించి సురక్షితంగా గమ్యస్థానాలు చేరుకోవాలని సూచించారు.

ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - మార్టూరు

మండలంలో తుఫాను వల్ల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఎఒ రధాకృష్ణ అన్నారు. వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు ఈనెల 8 వరకు పంటలన్నీ గ్రామాలకు వెళ్లి ఈ క్రాప్ నమోదు చేస్తారని తెలిపారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడారు. ఈ క్రాపు నమోదు చేయించుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పేరు నాగేశ్వరరావు, వీరవల్లి కృష్ణమూర్తి, జి మోహనరావు, శేషాద్రి, బొల్లాపల్లి, ద్రోణాదుల, బొబ్బేపల్లి, తాటివారిపాలెం రైతులు పాల్గొన్నారు.

సోషలిజం వైపు అమెరికా ప్రజల చూపు

వామపక్షాల నాయకులు డీకేఎం రఫీ, అందె నాసరయ్య

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

అమెరికా దేశంలోని న్యూయార్క్ నగర మేయర్‌గా సోషలిస్టు అభ్యర్థి న్యూయార్క్ నగర మేయర్‌గా ఎన్నికైన సందర్భంగా అభినందనలు తెలియజేస్తూ సిపిఎం, సిపిఐ నాయకులు గురువారం సాయంత్రం స్థానిక కోర్టు కూడలి నందు మిఠాయిలు పంచి, బాణా సంచాలు పేల్చి, అభినందన సభ నిర్వహించారు. ఈ సభకు సిపిఐ మార్కాపురం డివిజన్ కార్యదర్శి షేక్ ఖాసిం అధ్యక్షత వహించగా సిపిఐ నాయకులు అందె నాసరయ్య, సిపిఎం మార్కాపురం పట్టణ కార్యదర్శి డికె రఫీ మాట్లాడుతూ పెట్టుబడిదారీ వ్యవస్థ తిరుగులేదని గంభీరాలు పలుకుతున్న రోజుల్లో పెట్టుబడిదారీ అగ్ర దేశం అమెరికాలోని న్యూయార్క్ నగర మేయర్‌గా సోషలిస్టు నాయకుడు ఎన్నుకోవడం గర్వించదగిన విషయం అన్నారు. ప్రపంచం మొత్తం కమ్యూనిస్టు విధానాల వైపు యువత ఆకర్షితులు అవుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దగ్గుపాటి సోమయ్య, మార్కాపురం సిపిఎం మండల కార్యదర్శి గుమ్మా బాలనాగయ్య, సిపిఎం నాయకులు పి. రూబెన్, ఏనుగుల సురేష్ కుమార్, షేక్ కరీముల్లా, గుండారెడ్డి శేష్ రెడ్డి, కట్ట సుబ్బారావు, సిపిఐ నాయకులు గుండాల కాశయ్య, రైతు నేత గాలి వెంకటరామిరెడ్డి, ఎస్‌కె.సలీం, కేశవ, గోపి,లక్ష్మయ్య శంకర్, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ భాను, మహబూబ్ వలి పాల్గొన్నారు.

మద్దిపాడు: న్యూయార్క్ నగర మేయర్‌గా జోహాన్ మమాని గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కాలం సుబ్బారావు అన్నారు. మండల కేంద్రమైన మద్దిపాడులోని కళా కేంద్రంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలం సుబ్బారావు మాట్లాడుతూ మమాని గెలుపు అమెరికా గడ్డపై ఒక ప్రత్యామ్నాయ గళాన్ని వినిపించేదుకు పెద్ద సాధనంగా మారుతుందన్నారు. ప్రపంచంలో అభ్యుదయ, ప్రగతిశీల శక్తులకు నైతిక బలం ఇస్తుందన్నారు. డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన మమాని గెలుపు ప్రజల విజయం అన్నారు. ట్రంపు విధానాలను న్యూయార్క్ ప్రజలు తిరస్కరించారన్నారు. ట్రంపు అనుసరిస్తున్న విధానాలకు ఇది చెంపపెట్టు అన్నారు. ఈ సమావేశంలో నాయకులు కనపర్తి సుబ్బారావు, ఉబ్బా వెంకటేశ్వర్లు, ఆదిలక్ష్మి,యలమంద, కాకుమాను సుబ్బారావు, గంగిశెట్టి నరసింహారావు, వెంకటేశ్వర్లు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురంలో మాట్లాడుతున్న వామపక్ష నేతలు

మద్దిపాడులో మాట్లాడుతున్న కాలం సుబ్బారావు

చీరలు పంపిణీ చేస్తున్న గొట్టిపాటి లక్ష్మి

చీరలు పంపిణీ

ప్రజాశక్తి-తాళ్ళూరు

కార్తీక పౌర్ణమి సందర్భంగా తాళ్ళూరు మండలం తురకపాలెం గ్రామంలో టీడీపీ నాయకులు ఏర్పాటు చేసిన మహిళల కోలాటం ప్రదర్శన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, లలితసాగర్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోలాటం ప్రదర్శించిన 40 మంది మహిళలకు డాక్టర్ లక్ష్మి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తురకపాలెం గ్రామానికి చెందిన రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ బొమ్మిరెడ్డి ఓబులరెడ్డి, సర్పంచి చంద్రగిరి గురవారెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

శ్రీనిధి వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న అధికారులు

సిబ్బంది పనితీరు మార్చుకోవాలి

డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ టి.నారాయణ

ప్రజాశక్తి-కొనకనమిట్ల

కొనకనమిట్ల మండల మహిళా సమైక్య కార్యాలయంలో మొదటి బుధవారం మండల స్థాయిలో వివిఎల మీటింగ్‌ను డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ టి.నారాయణ విజిట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది పనితీరు మార్చుకోవాలన్నారు. సెర్ప్ బ్యాంకు లింకేజీ ప్రాజెక్టు మేనేజర్ జివిఎస్ మూర్తి, బ్యాంక్ లింకేజ్ లిస్టులో ఉన్నందున విజిట్ చేసి విఆర్‌ఎలను రివ్యూ చేశారు. వారాలలోపు ప్రోగ్రెస్ ఇంప్రూవ్ చేయకుంటే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని సబ్జెక్టుల పైన రివ్యూ చేసి నెక్స్ రివ్యూ మీటింగ్‌కు ప్రోగ్రెస్ ఇంప్రూవ్ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ సమావేశంలో మన డిపిఎం బ్యాంక్ లింకేజ్ అంబేద్కర్, డిపిఎం ఎల్‌హెచ్ దానం, శ్రీనిధి ఎజిఎం ఉదయ్, శ్రీనిధి మేనేజర్ సులోచన, ఎపిఎం సుధాకర్, సీసీలు మండల సమైక్య అకౌంటెంట్లు, మండల సమైక్య అధ్యక్షురాలు పాల్గొన్నారు.

ఉచిత కేన్సర్ వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి పట్టణంలో గురువారం జననీ చారిటబుల్ ట్రస్ట్ మరియు ఒమేగా హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యాధునిక వైద్య పరీక్షలు అందుబాటులో లేని గ్రామీణ ప్రాంత మహిళలకు ఇలాంటి శిబిరాలు గొప్ప వరమని, ప్రతి మహిళ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రాజీవ్ మెహన్, సుభశ్రీ వైద్య సేవలు అందించారు. శిబిరంలో మొత్తం 64 మంది మహిళలకు పాప్ స్మియర్ పరీక్షలు, 52 మందికి మామోగ్రఫీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ శ్రీకాంత్, రామారావు, ఒమేగా హాస్పిటల్ సిబ్బంది, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

'చౌతన్' కార్యాలయ ప్రారంభోత్సవం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

చౌతన్ ట్రేడర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఒంగోలులో రెండో బ్రాంచ్ నూతన కార్యాలయాన్ని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రదీప్ మామిడి (మాల్యాద్రి) జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కొండపి నియోజకవర్గంలోని 12 మంది విభిన్న ప్రతిభావంతులకు ఎంహెచ్‌వోలుగా ఎంపిక చేసి నియామకపత్రాలను అందజేశారు. నియామక పత్రాలు అందుకున్న దివ్యాంగులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ మామిడి ప్రదీప్‌ను ఆఫీసు సిబ్బంది, ప్రముఖులు శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ క్యాతలిక్ ఫాదర్ భాస్కర్ మలపోలు, నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాసరావు, చక్రవర్తి, తిరుపతి రెడ్డి, నరసింహారావు, శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

నియామకపత్రాలు అందజేస్తున్న ఎండీ ప్రదీప్

ఘనంగా జయంత్ బాబు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-మద్దిపాడు

రాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య చైర్మన్ మండవ జయంత్ బాబు పుట్టినరోజు వేడుక ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని వెల్లంపల్లి వద్ద గల ఆవాజ్ హోటల్లో గురువారం ఎమ్మెల్యే సోదరుడు బొమ్మాజీ అనిల్ వేడుకలకు హాజరై జయంత్ బాబుకు శుభాకాంక్షలు తెలిపారు. ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ జయంత్ బాబుకు ప్రత్యేకంగా ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పలు గ్రామాల నుంచి వచ్చిన టిడిపి నాయకులు జయంత్ బాబు అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంత్ బాబుకి తినిపించారు. ఈ వేడుకలో మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మండవ రంగారావు, నాగులుప్పలపాడు మండల పార్టీ అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్, దేవభక్తుని ప్రసాద రావు, కడియాల రఘుబాబు, నాయుడు భానుచందర్, ముత్తనపల్లి రామలింగయ్య, మండవ గోపీచంద్, ముల్పూరి మురళి, రెబ్బవరపు ప్రభాకర్, పోకూరి శ్రీనివాసరావు, చుండూరి రఘురాం, కాకర్ల విజయ్, రావి ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న జయంత్ బాబు

సీఎంను కలిసిన గొట్టిపాటి లక్ష్మి

ప్రజాశక్తి-దర్శి

టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. తుఫాన్ నష్ట నివారణ చర్యలు రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి అవసరమైన నిధులు తదితర అంశాలపై చర్చించారు. దర్శి నియోజకవర్గంలోని వెనుకబడిన దొనకొండ ప్రాంతంలో ఆర్డీఎస్ పరిశ్రమను స్థాపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టడం పట్ల ఎంతో ఆనందంగా ఉందన్నారు. దర్శి పట్టణంలో డిగ్రీ కాలేజీ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరుకు సీఎం చంద్రబాబు హామీ ఇచ్చినట్లు తెలిపారు. తుఫాన్ నష్టంపై నివేదిక అందజేశారు.

సీఎంతో గొట్టిపాటి లక్ష్మి

జగన్‌ను కలిసిన అశోక్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-శింగరాయకొండ

వైసిపి అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని క్యాంప్ ఆఫీసులో ఆ పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్, మాజీ రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి కలిశారు. ఇటీవల కాలంలో పార్టీ రాష్ట్ర పదవి కేటాయించినందుకు జగన్‌కు అశోక్ కుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దివంగత వైఎస్సార్ విగ్రహాన్ని జగన్మోహన్‌రెడ్డికి అందజేశారు.

జగన్‌తో అశోక్‌కుమార్ రెడ్డి

శంకుస్థాపన చేస్తున్న డిసిఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి

నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి

ప్రజాశక్తి-వెలిగండ్ల

మరుగుదొడ్ల నిర్మాణ పనులలో అధికారులు నాణ్యత పాటించాలని డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి అన్నారు. ఎంపిడీవో, తహశీల్దార్ కార్యాలయాల్లో గురువారం మరుగుదొడ్ల నిర్మాణ పనులకు శ్యామల కాశిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా మరుగుదొడ్ల నిర్మాణానికి ఆరు లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, మాజీ టిడిపి అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపిటిసి చిలకల వెంకటేశ్వర రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు మొటాటి సుబ్బారెడ్డి, కేసరి రమణారెడ్డి, మీనిగ కాశయ్య, పిన్నిక బాలకోటయ్య, కర్నాటి భాస్కర రెడ్డి, నల్లబోతుల నాగరాజు, సంపతి రాజగోపాల్, అతి శీను పాల్గొన్నారు.

సిఐ శ్రీనివాసరావును సత్కరిస్తున్న టీడీపీ నాయకులు

సిఐ శ్రీనివాసరావుకు సన్మానం

ప్రజాశక్తి-పామూరు : పామూరు సిఐ శ్రీనివాసరావును టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బొల్లా నరసింహారావు ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం నాయకులు పరిచయాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పామూరు మండల టిడిపి అధ్యక్షులు బొల్లా నరసింహారావు, పామూరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ అమీర్ బాబు, ఇరి కోటిరెడ్డి, పాలపర్తి వెంకటేశ్వర్లు, పందిటి హరీష్ దేవరపు మాల్యాద్రి, మన్నం రమణయ్య, గోళ్ళ వీరబాబు, షేక్ ఖజారహమతుల్లా, షేక్ హజ్ గౌస్, షేక్ మొబీనా మౌలాలి, షేక్ పత్తుమస్తాన్, మొరుబోయిన గిద్దయ్య, షేక్ నాయబ్ పాల్గొన్నారు.

తుపాను బాధితులకు నిత్యావసరాలు పంపిణీ

బాధితులకు సరుకులు అందజేస్తున్న ఆనందబాబు

రేపల్లెలో నిత్యావసరాలు అందజేస్తున్న శివప్రసాద్

చెరుకుపల్లిలో పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మోంథ తుఫాన్ బాధిత చేనేత కుటుంబాలకు శాసన సభ్యులు నక్క ఆనందబాబు చేతుల మీదగా నిత్యావసర సరుకులు గురువారం పంపిణీ చేశారు. మండలంలోని ఐలవరంలో 621 చేనేత కుటుంబాలు, భట్టిప్రోలులో 166 చేనేత కుటుంబాలు కలిపి 787 చేనేత కుటుంబాలకు సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత వృత్తి రక్షణ, చేనేత కుటుంబాల పునరుద్ధరణకు కూటమి ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. తుఫాను వల్ల నష్టపోయిన ప్రతి చేనేత కుటుంబం తిరిగి నిలబడే వరకు తమ సహాయం కొనసాగుతుందని చెప్పారు. ఇటీవల మోంత తుఫాను ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన చేనేత కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం, నిత్యావసర సరుకుల పంపిణీ చేసినట్లు తెలిపారు. సిఎం చంద్రబాబు ఆదేశాల మేరకు చేనేత కుటుంబాల పునరావాసం కోసం 50 కేజీల బియ్యం, కందిపప్పు, పామాయిల్, బంగాళ దుంపలు, ఉల్లిపాయలు తదితర నిత్యావసర సామగ్రి అందజేశారు. చేనేత వృత్తిపై ఆధారపడి జీవనోపాధి నడుపుకునే కుటుంబాలు తుఫాను వల్ల నష్టపోయిన వారికి ప్రభుత్వం వెంటనే స్పందించి సహాయాన్ని అందించడం గర్వకారణమని అన్నారు.

ఇంకొల్లు : మండలంలో తుఫాను సమయంలో పునరావాసం పొందిన బాధితుల్లో బ్యాంకు ఖాతాలు లేని బాధితులకు గురువారం నగదు పంపిణీ చేశారు. ముగ్గురికన్న ఎక్కువ మంది ఉన్న కుటుంబానికి రూ.3వేలు, ఇద్దరు ఉంటే రూ.2వేలు, ఒక్కరు ఉంటే రూ.వెయ్యి చొప్పున ప్రభుత్వ ఆదేశాల మేరకు పర్చూరు ఎఎంసి చైర్మన్ గుంజి వెంకట్రావు, టిడిపి అధ్యక్షులు నాయుడు హనుమంత రావు, తహశీల్దారు వివిఎస్‌వి శ్రీనివాసరావు, ఎంపిడిఒ జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అందించారు. కార్యక్రమంలో ఇంకొల్లు సొసైటీ ప్రెసిడెంట్ కరి శ్రీనివాసరావు, ఇంకొల్లు, నాగండ్ల విఆర్‌ఒలు పి వెంకటేశ్వర్లు, జి సురేష్, నక్కలపాలెం నాయకులు చిలుకూరు శ్రీనివాసరావు, గంగవరం మాజీ ప్రెసిడెంట్ సుబ్బారావు పాల్గొన్నారు.

రేపల్లె : మొందా తుఫాన్ వల్ల నష్టపోయిన చేనేత కార్మికులకు మండలంలోని ఇసుకపల్లి చేనేత సహకార సంఘం వద్ద బియ్యం, నిత్యావసరాలు మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరులు శివప్రసాద్ గురువారం పంపిణీ చేశారు. 50కిలోల బియ్యం, కందిపప్పు, ఆయిల్, బంగాళా దుంపలు అందజేశారు. ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. టిడిపి నాయకులు తాతా ఏడుకొండలు, నాంచారరావు, కౌన్సిలర్ గంగమ్మ, సొసైటీ మేనేజర్ శోభన్ బాబు, పాల కేంద్రం కార్యదర్శి వీరశంకర్, వై యానాధిరావు, ధర్మతేజ పాల్గొన్నారు.

యద్దనపూడి : మండలంలోని పూనూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల నందు మొంథా తుఫాన్ సమయంలో పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందిన 32 కుటుంబాలకు తహశీల్దారు రవి కుమార్ ఒక్కొక్క కుటుంబానికి నగదు, సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పునరావాస కేంద్రంలో తుఫాన్ సమయంలో ఆశ్రయం పొందిన వారికి రూ.64వేలు మంజూరైనట్లు చెప్పారు. 32 కుటుంబాల్లో 16 కుటుంబాలకు బ్యాంకు ఖాతాలు ఉండగా వారికి నగదు నేరుగా జమ చేశారని, బ్యాంకు ఖాతాలు లేవని ఆయన చెప్పారు. బ్యాంక్ ఖాతాలు లేని వారికి నగదు, సరుకులు పంపిణీ చేశారు. 32మందిలో 11 మందికి రేషన్ కార్డు లేవని, వారికి కూడా 25కేజీల చొప్పున బియ్యం పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో విఆర్‌ఒ వసంతరావు, విఆర్‌ఎ అశోక్, మాజీ సర్పంచ్ బోయపాటి సాంబశివరావు పాల్గొన్నారు.

చెరుకుపల్లి : వర్షాల వలన పనులు కోల్పోయిన చేనేత కార్మికులకు బియ్యం, నిత్యవసరాలు గురువారం పంపిణీ చేశారు. మండలంలోని చెరుకుపల్లి, గుల్లపల్లి, కనగాల, రాజోలు గ్రామాల్లోని 400 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కుటుంబానికి బియ్యం 50 కేజీలు, పంచదార, కందిపప్పు, ఉల్లి పాయలు, దుంపలు కేజీ చొప్పున, పామోలిన్ ఒక లీటర్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎంఆర్‌కె మూర్తి, కందుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, నాగుల పున్నారావు, సొంటి సుబ్బయ్య పాల్గొన్నారు.

పర్చూరు : మండల కేంద్రమైన పర్చూరులోని రేషన్ షాపుల్లో వరద బాధితులకు బియ్యం, నిత్యవసర సరుకులు గురువారం 30 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం అందజేసిన సహాయాన్ని కూటమి నాయకులు పంపిణీ చేశారు. ఒక్కొక్క కుటుంబానికి 25కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, నూనె ప్యాకెట్, బంగాళదుంప, ఉల్లిపాయలు కేజీ చొప్పున బాధితులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు షేక్ గౌస్ బాషా, మల్లాది సురేష్, షేక్ గౌస్, విఆర్‌ఒ శ్రీనివాసరావు, డీలర్లు పవన్, రాఘవయ్య పాల్గొన్నారు.

ఇంకొల్లులో నగదు పంపిణీ చేస్తున్న అధికారులు

పంపిణీ చేస్తున్న యద్దనపూడి తహశీల్దారు రవికుమార్

పర్చూరులో రేషన్ పంపిణీ చేస్తున్న దృశ్యం

అమృతలూరులో పారిశుద్ధ్యం నిర్వహణ

ప్రజాశక్తి - అమృతలూరు

మొంథా తుఫాను ప్రబావం వలన అమృతలూరులో యుద్ధ ప్రాతిపదికన పారిశుద్యం, సూపర్ క్లోరినేషన్‌ను సర్పంచ్ దేవరకొండ రాము ముమ్మరం చేశారు. గ్రామంలో తుఫాను ప్రబావంతో గ్రామ ప్రజలకు అంటువ్యాదులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులు ఈ నెల 4న ప్రారంభించారు. పారిశుద్ధ్య నిర్మూలన గురువారంతో పూర్తి చేసినట్లు తెలిపారు. శాసన సభ్యులు నక్కా ఆనంద్ బాబు ఆదేశాల మేరకు మొంథా తుఫాను వల్ల కురిసిన వర్షాలకు మురుగు కాలువలు పూడిపోయి రోడ్లు మీదకు, ఇళ్లల్లోకి మురుగు నీరు చేరడంతో నీళ్లు నిలిచి ప్రజలు ఇబ్బంది పడ్డారు. కాల్వల్లో పూడిక, మురుగు తొలగించారు. బ్లీచింగ్ చల్లించారు. రక్షిత తాగునీటి పదకాల ట్యాంకుల్లో క్లోరినేషన్ పూర్తి చేశామని అన్నారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ జె శ్రీనివాస్ మౌర్య, బిల్ కలెక్టర్ రిజ్వాన్ బాబు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు పరిశీలిస్తున్న సర్పంచ్ రాము

8న వెలిగొండ జలాల సాధన సదస్సు

ప్రజాశక్తి-కనిగిరి

ఈనెల 8న ఉదయం 10.30 గంటలకు కనిగిరి పట్టణంలోని డాక్టర్ గురుబ్రహ్మం యోగా మందిరంలో జెవివి ఆధ్వర్యంలో వెలుగొండ జలాల సాధన సదస్సు జరుగుతుందని జెవివి సీనియర్ నాయకులు వి మాలకొండ రెడ్డి తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య వక్తగా జెవివి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ శాసన మండలి సభ్యులు కెఎస్ లక్ష్మణరావు, అతిథులుగా నీటిపారుదుల రంగ నిపుణులు రాచర్ల శివ, డాక్టర్ ఎం శ్యాం పసాద్, మానవతా సంస్థ ప్రతినిధి ముక్కు బాలకృష్ణారెడ్డి, జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సురేష్, జెవివి రాష్ట్ర అభివృద్ధి కమిటీ కన్వీనర్ కే వసుంధర పాల్గొంటారని తెలిపారు. నేతలు చెప్పే విషయాలు అర్థం చేసుకోవాలని కోరారు. రైతులు నిరుద్యోగులు, వ్యాపారులు, మేధావులు పాల్గొని, వెలుగొండ జలాల సాధన కోసం ఈ సదస్సును జయప్రదం చేయాలని కోరారు.

మధుసూదన్‌రెడ్డితో సమావేశమైన నాయకులు

నేడు వైసిపి సంతకాల సేకరణ

ప్రాజాశక్తి - ఇంకొల్లు

నేడు పర్చూరు రోడ్డులోని ఎస్‌బిఐ బ్యాంకుపైన ఉన్న కామాక్షి లాడ్జిలో వైసిపి కార్యకర్తల సమావేశం గాదె మధు సూధనరెడ్డి నిర్వహించారు. అభివృద్ధిపై తీసుకోవాల్సిన చర్యలు, వైద్య కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ, తుఫాను వల్ల పంట నష్టాలు, రైతు సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు చిని పూర్ణచందర్రావు, జిల్లా నాయకులు బండారు ప్రభాకరరావు, రైతు విభాగం కన్వీనర్ కన్వీనర్ పులకండం రామకృష్ణ ఉన్నరు.

యద్దనపూడి : మండలంలోని యద్దనపూడి, పూనూరు, గన్నవరం గ్రామాల్లో శుక్రవారం జరిగే కొటి సంతకాల ప్రజా ఉద్యమంలో వైసిపి ఇంచార్జి గాదే మధుసూదనరెడ్డి పాల్గొంటారని వైసిపి కన్వీనర్ రావూరి వేణుబాబు తెలిపారు. సాయంత్రం 5 గంటలకు జరుగుతుందని తెలిపారు. కావున వైసిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ అధ్యక్షులు, వివిధ హెూదాల్లోని ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ రత్నకుమారి

శక్తి యాప్‌పై అవగాహన

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని యనమదల బస్టాండ్ సెంటర్‌లో ఎస్‌ఐ రత్నకుమారి తన సిబ్బందితో వాహన చోదకులు, వ్యవసాయ కూలీలకు శక్తి యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహన చోదకులు వాహనాన్ని బైటకు తీసినప్పుడు వాహనానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు కచ్చితంగా దగ్గర ఉంచుకోవాలని అన్నారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించి తమ ప్రాణాలు కాపాడుకోవాలని అన్నారు. శక్తి యాప్ ప్రతి ఒక్కరికి రక్షణ ఇస్తుందని అన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ కుమార్, రేవతి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటి ఎం శేషగిరిరావు

రక్తదానం ప్రాణదానంతో సమానం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

రక్తదానం ప్రాణదానం కన్నా మిన్నని సిఐ మాదినేని శేషగిరిరావు అన్నారు. పోలీసు అమర వీరుల వారోత్సవాల సందర్భంగా సర్కిల్ కార్యాలయంలో రక్త దాన శిబిరం గురువారం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ వైద్యశాల సూపర్నెంట్ డాక్టర్ అశోక్ రెడ్డి, బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు దాతల నుండి రక్తం సేకరించారు. మార్టూరు, యద్దనపూడి ఎస్‌ఐలు షేక్ సైదా, రత్నకుమారి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పోటీల నిర్వహిస్తున్న విద్యాధికారులు

వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని ఉప్పుటూరు జడ్పీ ఉన్నత పాఠశాల్లో విద్యార్థినీ, విద్యార్థులకు గిరిజన యోధుడు బిర్సా ముండా జీవితం గురించి వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు గురువారం నిర్వహించారు. వ్యాసరచన పోటీలో 9వ తరగతి విద్యార్థిని కందుల నిషి ప్రథమ, 9వ తరగతి విద్యార్థిని జగన్నాథం గీతిక ద్వితీయ స్థానాల్లో నిలిచారు. చిత్రలేఖనం పోటీల్లో 7వ తరగతి విద్యార్థి నలగొర్ల మణికంఠ ప్రథమ, 8వ తరగతి విద్యార్థిని కాల్వ నాగసింధు ద్వితీ స్థానం పొందినట్లు హెచ్‌ఎం వసుంధరాదేవి తెలిపారు. ఎంఇఒ కోటేశ్వరరావు, వెంకట్రామయ్య పర్యవేక్షించారు.

8న ఆలయ ట్రస్టు రిజిస్ట్రేషన్

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని చెరుకూరులో వేంచేసిన శ్రీ గంగా పార్వతీ సమేత కోటేశ్వర స్వామి ఆలయానికి 8న శనివారం కంచి కామకోటి పీఠ జగద్గురువులు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గురువారం తెలిపారు. 300 ఏళ్ళ చరిత్ర కలిగిన ఆలయం పుచ్చావారి వంశస్తులచే సేవలందుకుంటూందని, పుచ్చా సూర్యనారాయణ ధర్మకర్తగా వ్యవహరిస్తూ పుచ్చా దక్షిణామూర్తి, పుచ్చా రాజగోపాల్‌తో కలిసి ఆలయ ట్రస్టును రిజిష్టరు చేయించారని తెలిపారు. పుచ్చా వంశం వారి అభ్యర్థన మేరకు ఇటీవలే కంచి కాంచీపురం కామకోటి పీఠం వారు తమ సంరక్షణలోకి తీసుకున్నారని తెలిపారు. పురాతన ఆలయాన్ని పునర్నిర్మాణం చేయాలని కృషి చేస్తున్నట్లు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

మండల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-సిఎస్‌పురం

మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. మండలంలో తెలుగుదేశం బలోపేతానికి కార్యకర్తలంతా కృషి చేయాలని కోరారు. గురువారం సాయంత్రం సిఎస్‌పురంలో నూతనంగా ఏర్పాటు చేసిన టిడిపి కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. సిఎస్ పురంలో రూ.3కోట్లతో సిమెంట్ రోడ్డు నిర్మించినట్లు తెలిపారు. గ్రామంలో అన్ని ప్రధాన రోడ్లను సిమెంట్ రోడ్లుగా మార్చేందుకు, అలాగే బస్టాండ్ సెంటర్‌ను ఆధునికరించినట్లు ఆయన తెలిపారు. టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి, మన్నేపల్లి శ్రీనివాసులు, నాగిశెట్టి చినమాలకొండయ్య, బోయళ్ళ నారాయణరెడ్డి, గుంటిమడుగు శ్రీనివాస్‌వర్మ, మాజీ ఎంపిపి తోడేటి పెద్దఅల్లూరయ్య, లాయర్ శ్రీను, టిడిపి పట్టణ అధ్యక్షులు బత్తుల వెంకటాద్రి, సర్పంచ్ శ్రీరాం పద్మావతి పాల్గొన్నారు.

రైలు ఢీకొని యువకుడు మృతి

ప్రజాశక్తి - బాపట్ల

జిఆర్‌పి ఎస్ఐ సరస్వతి తెలిపిన వివరాల ప్రకారం చీరాల పట్టణం విఠల్ నగర్ ప్రాంతానికి చెందిన మారుగడ సురేష్ బాబు (20) రైలు పట్టాలు దాటుతూ గూడ్స్ రైలు ఢీ కొట్టడంతో మృతి చెందాడు. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్న సురేష్ బాబు చీరాల నుండి బాపట్లకు రైలులో వచ్చి బాపట్ల 3వ నెంబరు ప్లాట్‌ఫారంపై దిగి తాపీ పనికి కర్లపాలెం వెళ్లేందుకు రైలు పట్టాల అంచున నడుస్తూ ఉప్పరపాలెం గేటు వద్ద పట్టాలు దాటుతున్న సమయంలో గూడ్స్ రైలు ఢీ కొని మృతి చెందినట్లు తెలిపారు. మృతుని చెవిలో ఇయర్ ఫోన్స్‌తో పాటలు వింటూ దాటుతుండగా రైలు శబ్దం వినపడకపోవడంతో ఈ దుర్ఘటన జరిగినట్లు తెలిపారు. మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాల శవాగారానికి తరలించారు.

విష్ణుస్వరూప్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-సిఎస్‌పురం

మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు అల్లుడు, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ చెన్నంశెట్టి రామచంద్రయ్య కుమారుడు విష్ణు స్వరూప్ ప్రథమ వర్ధంతి కడవ పట్టణంలోని సాయిశ్రీనివాస గార్డెన్స్‌లో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, కుటుంబ సభ్యులు పాల్గొని విష్ణు స్వరూప్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రక్షిత ఫార్మసీ అధినేత చందన రామేశ్వరావు, ప్రముఖ పారిశ్రామిక వేత్త టి గిరిధర్‌రెడ్డి, అడ్వకేట్ మహేందర్‌రెడ్డి, కదిరి ప్రకాశ్‌రావు, కదిరి పిచ్చయ్య, కదిరి రమణయ్య, నున్నా నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన రైతులందరికీ న్యాయం చేస్తాం

ప్రజాశక్తి-సిఎస్‌పురం

అర్హులైన రైతులందరికీ న్యాయం చేస్తామని కనిగిరి ఆర్‌డిఓ కేశవర్ధన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని రేగుల చెలక గ్రామంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. రైతుల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించి పరిశీలిస్తారని తెలిపారు. 151 దరఖాస్తులు వచ్చినట్లు ఆర్‌డిఓ తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ మహమ్మద్ హుస్సేన్, సర్పంచ్ బత్తుల కష్టకుమారి, రమణయ్య, వీఆర్‌ఓలు షరీఫ్, మాలకొండయ్య పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-తాళ్లూరు

తాళ్లూరులో 10వ తరగతి పరీక్షా కేంద్రాలైన శ్రీసరస్వతి హైస్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను డిప్యూటీ డిఇఓ చంద్రమౌళేశ్వరరావు గురువారం పరిశీలించారు. కేంద్రాల్లో వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించాలని కోరారు. ఆయన వెంట ఎంఇఓలు జి సుబ్బయ్య, ఎల్ సుధాకర్ ఉన్నారు.

సిఐటియు మహాసభలు జయప్రదం చేయాలి

ప్రజాశక్తి- సిఎస్‌పురం రూరల్

సిఐటియు 13వ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు రాయల మాలకొండయ్య కోరారు. స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం పొదుపు మహిళలతో సమావేశం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులు, స్కీం వర్కర్లు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 8, 9 తేదీల్లో దర్శిలో సిఐటియు 13వ జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్మిక వర్గ ఐక్యత, పోరాటం, శ్రామిక వర్గ విముక్తి లక్ష్యంగా 1970వ సంవత్సరం మే నెల 30న ఏర్పడిన సిఐటియు నాటి నుంచి నేటి వరకు కార్మిక వర్గ హక్కుల రక్షణకు సమస్యల పరిష్కార సాధనకై నిరంతరం పోరాడుతుందని తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నారని, ఉద్యోగులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి రాబోయే కాలంలో వాటి పరిష్కారానికి అవసరమైన ఉద్యమ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులు, స్కీం వర్కర్లు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రైవేటీకరణ విధానాలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ కార్మిక, ప్రదర్శన బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. కార్మికులు సభకు హాజరై జయప్రద చేయాలని కోరారు. అనంతరం వెలుగు యానిమేటర్‌లు కరపత్రం విడుదల చేశారు. కార్యక్రమంలో ప్రియాంక మస్తాన్ బి, లక్ష్మీకాంతం, వాణి, ఖాజాబీ, రాధ, మెరీనా పాల్గొన్నారు.

సిఐటియు కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న యానిమేటర్‌లు

'తెల్ల బర్లీ' రైతుల జాబితా సిద్ధం చేయండి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో తెల్ల బర్లీ పొగాకు పండించే రైతుల జాబితాలు సిద్ధం చేయాలని సంయుక్త కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ అధికారులను ఆదేశించారు. స్థానిక పిజిఆర్‌ఎస్ హాలులో రబీ సీజన్ 2025-26లో తెల్ల బర్లీ పొగాకు సాగు నియంత్రణపై జెసి అధ్యక్షతన కంపెనీ ప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, పొగాకు రీజినల్ మేనేజర్‌తో జిల్లా స్థాయి సమావేశం గురువారం జరిగింది. సమావేశంలో తెల్ల బర్లీ పొగాకు పండించే రైతుల నుండి వారి ఉత్పత్తులను కొనుగోలు చేసే విషయంపై కంపెనీ ప్రతినిధులతో అవగాహన ఒప్పంద పత్రం చేసుకోవటం, కావలసిన మౌళిక సూత్రాలు రూపొందించేందుకు జాగ్రత్తలపై చర్చించారు. జెసి మాట్లాడుతూ పొగాకు కంపెనీ ప్రతినిధులు తెల్లబర్లీ పొగాకు ఉత్పత్తులు ఎంఓయు ద్వారా ప్రతి ఒక్క రైతు నుండి కొనుగోలు చేసేందుకు మార్గదర్శకాలు రూపొందించుకోవాలని అన్నారు. కంపెనీ ప్రతినిధుల ఫోన్ నెంబర్లు రైతులు, వ్యవసాయ అధికారులకు అందుబాటులో ఉండాలన్నారు. ఈనెల 26న జరిగే సమావేశానికి పూర్తి సమాచారంతో హాజరు కావాలని వ్యవసాయ అధికారులు, పొగాకు కంపెనీ ప్రతినిధులను జెసి ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డాక్టర్ ఎస్ శ్రీనివాసరావు, పొగాకు బోర్డు రీజినల్ మేనేజర్, పలు కంపెనీల ప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జెసి గోపాలకృష్ణ

మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - బాపట్ల

మైనారిటీ అభ్యర్థులకు టీచర్ ఎలిజిబుల్ టెస్ట్‌కు ప్రభుత్వం ఉచిత శిక్షణ అందిస్తుందని భావపురి ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపల్ ఆవుల వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీ అభ్యర్థుల ఉచిత శిక్షణకు 14 ప్రైవేటు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. వాటిలో తమ కోచింగ్ సెంటర్‌ను ఎంపిక చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 10 నుండి నిర్వహించే టెట్ పరీక్షల్లో ఎస్‌జిటి, సెకండరీ గ్రేడ్ టీచర్, స్కూల్ అసిస్టెంట్లకు నెల రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉచిత శిక్షణకు సంబంధించిన గోడ ప్రతులు గురువారం ఆవిష్కరించారు. ఉచిత శిక్షణకు అర్హులైన ముస్లిం, క్రిస్టియన్, నూర్ బాషా, శిక్కు, బౌద్ధ, జైన, పారశీ మైనారిటీ అభ్యర్థులు తమ టెన్త్, ఇంటర్, డిగ్రీ, డిఈడీ, బిఈడీ, ఆధార్ కార్డు, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు శ్రీ భావపురి విద్యా సంస్థలు, చెరుకుపల్లి అమీనా కోచింగ్ సెంటర్‌లో అందించి తమ పేరు నమోదు చేసుకోవాలని, ఉచిత శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఇంటూరి శ్రీనివాసరావు, అమీనా కోచింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ మొల్లా అమీనా, సీనియర్ ఫ్యాకల్టీ తోట వెంకటనారాయణ, వీరాస్వామి పాల్గొన్నారు.

గోడ ప్రతులు ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

పోలీసు స్టేషన్‌లో రికార్డుల పరిశీలన

ప్రజాశక్తి - ఇంకొల్లు

వార్షిక తనిఖీల్లో భాగంగా స్థానిక పోలీసు స్టేషన్‌ను చీరాల డిఎస్‌పి మొహమ్మద్ మొయిన్ గురువారం సందర్శించారు. స్టేషన్ క్రైమ్ రికార్డులు, కేసులకు సంబంధించిన పురోగతి తెలుసుకున్నారు. పెండింగులో ఉన్న కేసులకు సంబంధించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే వారిపై నిఘా వుంచి బైండోవర్ కేసు నమోదు చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించడానికి, సైబర్ నేరాలు కట్టడికి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. రాత్రి గస్తీ, అనుమానిత వ్యక్తుల సంచారంపైన నిఘా పెంచాలని అన్నారు. నేర నియంత్రణకు పోలీసు సిబ్బంది నిరంతరం కృషి చేయాలని సూచించారు. సిబ్బంది సమస్యలు తెలుసుకున్నారు. తనిఖీలో సిఐ వైవి రమణయ్య, ఎస్ఐ జి సురేష్ పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న డీఎస్పీ మహమ్మద్ మొయిన్

కూరగాయలు కొంటున్న ఎమ్మెల్యే ఉగ్ర దంపతులు

రైతు బజారులో కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి-కనిగిరి

రైతు బజారులో తాజా కూరగాయలు ఆకుకూరలు కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆయన సతీమణి డాక్టర్ కవిత ప్రజలకు సూచించారు. రైతు బజార్‌ను గురువారం సందర్శించారు. రైతు నుంచి నేరుగా రైతు బజారుకు వచ్చే కూరగాయలు, ఆకుకూరలు కొనుగోలు చేశారు. స్థానిక రైతు బజారును ప్రోత్సహించే ఉద్దేశ్యంతో కూరగాయలు కొనుగోలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. టిడిపి టౌన్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాల్గొన్నారు.

విఓఎలకు అవగాహన

ప్రజాశక్తి-దర్శి

విఓఎలు పొదుపు సంఘాల్లో పనిచేసే సభ్యులకు అవగాహన కల్పించాలని డిఆర్‌డిఏ పిడి టి నారాయణ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో ఏపిఎం రజియా సుల్తాన్ అధ్యక్షతన విఓఎలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు, రుణాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌పై అవగాహన, స్త్రీనిధిపై, రుణాల రికవరీపై అవగాహన కల్పించాలని అన్నారు. సీసీలు జి కోటేశ్వరమ్మ, కోటేశ్వర్రావు పాల్గొన్నారు.

తాళ్లూరు : విఓఎల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ మీటింగ్‌లో ప్రాజెక్టు డైరెక్టర్ టి నారాయణ, డిపిఎం ఫైనాన్స్ కపారావు, ఐబి ఏపిఎం ఆదిశేషు హాజరై అనేక కార్యక్రమాలను గురించి చర్చించారు. మండల సమాఖ్య అధ్యక్షులు ఎం సుజాత, ఏపిఎం దేవరాజ్, సీసీలు కోటేశ్వరరావు మోహన్‌రావు, కుమారి, విఓఎలు పాల్గొన్నారు.

కనిగిరి : స్థానిక వెలుగు కార్యాలయంలో విఓఎలతో ఈ క్లస్టర్ ప్రత్యేక అధికారి ఓ సుందర్రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. స్త్రీ నిధి గోడపత్రికను ఆవిష్కరించారు. ఏపిఎం అశోక్, డిఎంజి జిలాని, సీసీలు సుబ్రహ్మణ్యం, రమణయ్య, వజ్రమ్మ, మహబూబ్ పాల్గొన్నారు.

ఎఎంఐ జిల్లా అధ్యక్షునిగా ఇస్సాకు

ప్రజాశక్తి - పర్చూరు

అంబేద్కర్ ఇండియా మిషన్ (ఎఐఎం) జిల్లా నూతన అధ్యక్షునిగా కూరాకుల ఇసాకును నియమించినట్లు ఎఐఎం ప్రతినిధి పివి సునీల్ కుమార్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా మన వాడ, మన పంచాయతీ, మన పాలన ప్రాంతాల్లో అంబేద్కర్ గురించి అవగాహన సదస్సులు నిర్వహించాలని తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగ హక్కులపై ప్రజలతో కలిసి పనిచేయడానికి కృషి చేయాలని అన్నారు.

ఇకేవైసి పూర్తి చేయాలి

ప్రజాశక్తి - యద్దనపూడి

స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ జావేద్ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బందితో సమావేశం గురువారం నిర్వహించారు. గ్రామాల్లోని జాబ్ కార్డుదారుల ఇకెవైసి వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఈపాటికే 8,654 జాబ్ కార్డుదారుల ఇకెవైసి మాత్రమే పూర్తి చేశారని, మిగిలిన కూలీల ఇకెవైసి వెంటనే పూర్తి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఏపిఓ రేణుక, టిఏలు సుభాషిని, సుమలత, రాధ పాల్గొన్నారు.

రైతులు పంటలు పునరుద్ధరించాలి

ప్రజాశక్తి - చీరాల

తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతులు నిరుత్సాహానికి గురికాకుండా విత్తనాలు చల్లి మరల పునరుద్ధించాలని ఎఓ నిర్మల దేవి అన్నారు. మండలంలోని బోయినవారిపాలెం, ఈపురుపాలెం గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ మోహనకృష్ణ మాట్లాడుతూ రైతులకు సహకరించేందుకు సమాఖ్య ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. మాజీ ఎంపిటిసి బోయిన కేశవులు, విఎఎ జ్యోతి పాల్గొన్నారు.

పొగాకు సాగు చేయొద్దు..

రైతులకు మంత్రి గొట్టిపాటి సూచన

ప్రజాశక్తి-బల్లికురవ

వైట్ బర్లీ, బ్లాక్ బర్లీ పొగాకు వేయవద్దని, కనీసం మూడేళ్లు రైతులు స్వచ్ఛందంగా వాటి సాగుకు దూరంగా ఉండాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. కంపెనీల మాటలు నమ్మి మోసపోవద్దని చెప్పారు. తుపాను నష్టపరిహారానికి మరొక రెండు రోజులు పొడిగించినట్లు తెలిపారు. మండలంలోని కొత్తూరులో కొప్పెరపాడు నుండి జమ్మలమడక వరకు వెళ్లే రహదారి నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొప్పెరపాడు నుండి జమ్మలమడక వరకు బీటీ రోడ్డు రూ.4.75 కోట్లతో నిర్మించనున్నట్లు తెలిపారు. కొప్పెరపాడు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ విద్యార్థులు 430మందికి సైకిళ్లను

విద్యార్థులకు సైకిళ్లు అందజేస్తున్న మంత్రి గొట్టిపాటి

ఉచితంగా పంపిణీ చేశారు. సిఎం సహాయ నిధి ద్వారా ఎక్కువ మంది ప్రజల ఆరోగ్య సంరక్షణకు ఆర్థిక సహకారం అందించామని అన్నారు. అందులో భాగంగా 90 మందికి చెక్కులు, ఎల్ఓసి అందించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు దూళ్లిపాళ్ల హనుమంతరావు, సీనియర్ నాయకులు మలినీడి గోవిందరావు, సొసైటీ చైర్మన్ మామిళ్ళపల్లి ప్రవీణ్ పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా ప్రక్షాళనపై దృష్టి

కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఓటర్ల జాబితా ప్రక్షాళన (స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్) రూపకల్పనపై జిల్లా ఎన్నికల అధికారులు దృష్టి సారించాలని ఏపీ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ తెలిపారు. ఓటర్ల ప్రక్షాళన జాబితా తయారీపై అన్ని జిల్లాల కలెక్టర్లకు గురువారం వర్చువల్ విధానంలో శిక్షణ కార్యక్రమం జరిగింది. ఓటర్ల జాబితా రూపకల్పనకు బిఎల్ఓ లు సర్వే చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి చెప్పారు. 2002 సంవత్సరం నాటి ఓటర్లు, 2025 ఓటర్ల జాబితాతో పోల్చి విచారణ చేయాలన్నారు. ఇంటింటా ఓటర్ల సర్వే విచా రణ జరపాలన్నారు. 2002 సంవత్సరంలో ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్నవారు ఆధారాలు చూపించాల్సిన అవసరం లేదన్నారు. వేమూరు నియోజకవర్గానికి ఈఆర్వో పోస్ట్ ఖాళీ అయిందని, తక్షణమే ఉప కలెక్టర్ ను నియమించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి దష్టికి తీసుకువెళ్లారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న ఉప కలెక్టర్ నాగిరెడ్డి వేరొక జిల్లాకు బదిలీపై వెళ్లారని, ఆ స్థానంలో మరొకరిని నియమించా లని కోరారు. సమావేశంలో డిఆర్ఓ జి.గంగా ధర్ గౌడ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎస్.కె షఫీ, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అరకు కాఫీ సెంటర్ ఏర్పాటు చెయ్యాలి..

జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో ఏటీఎం, అరకు కాఫీ సెంటర్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో చేపట్టిన అభివద్ధి కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. కలెక్టర్ కార్యాలయం వెనుక వైపు ప్రహరీ గోడ తక్షణమే నిర్మించాలని కలెక్టర్ చెప్పారు. సమీకత కలెక్టరేట్ భవన నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. అంతర్గత రహదారుల నిర్మాణం త్వరగా ప్రారంభించాలని ఆర్అండ్‌బి డిఈ అరుణకుమారిని ఆదేశించారు. ఆయన వెంట డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, ఈటిసి ప్రిన్సిపాల్ తదితరులు ఉన్నారు.

13న యూనిట్ మార్చ్

దేశ ఐక్యత దినోత్సవం సందర్భంగా ఈనెల 13వ తేదీన యూనిట్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో రూపొందించిన గోడపత్రాలను కలెక్టర్ గురువారం స్థానిక కలెక్టరేట్లో విడుదల చేశారు. కార్యక్రమంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, కలెక్టరేట్ ఏవో మల్లికార్జున్ రావు, నెహ్రూ యువ కేంద్రం ఉప సంచాలకురాలు కిరణ్మయి, ఐటీసీ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

లోప రహిత ఓటర్ల జాబితాపై దృష్టి

అధికారులకు కలెక్టర్ రాజాబాబు ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

లోప రహిత ఓటర్ల జాబితా రూపకల్పనే లక్ష్యంగా ఇప్పటి నుంచే దృష్టి సారించాలని కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. ఈ దిశగా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని ఈఆర్ఒలను ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) నిర్వహణపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా నుంచి కలెక్టర్‌తో పాటు డిఆర్ఒ బి.చినఓబులేసు, ఈఆర్ఒలు, పలువురు ఏఈఆర్ఒలు పాల్గొన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను సిఈఒ వివేక్ యాదవ్ ఈ

మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

సందర్భంగా వివరించారు. అనంతరం అధికారులతో కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించారు. సమావేశంలో వివిధ నియోజకవర్గాలకు ఈఆర్ఒలుగా ఉన్న ఒంగోలు ఆర్డీవో కె. లక్ష్మీప్రసన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మాధురి, కుమార్, జాన్సన్, సత్యనారాయణ పాల్గొన్నారు.

రైతాంగాన్ని దగా చేస్తున్న

ప్రభుత్వాల మెడలు వంచాలి

- 26న రాష్ట్రవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు
- సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

రైతులకు అండగా ఉంటామని, ఆదాయం రెట్టింపు చేస్తామని నమ్మబలికి.. రైతాంగాన్ని సంక్షోభంలోకి నెట్టిన కేంద్ర ప్రభుత్వ ద్రోహాన్ని బహిర్గతం చేసే సమయం వచ్చిందని జాతీయ కార్మిక సంఘాల సమాఖ్య, సంయుక్త కిసాన్ మోర్చా, వ్యవసాయ కార్మిక సంఘాల సమాఖ్య నాయకులు పేర్కొన్నారు. రైతాంగాన్ని దగా చేస్తున్న ప్రభుత్వాల మెడలు వంచాలని పిలుపునిచ్చారు.

ఈ మేరకు గురువారం స్థానిక తరిమెల నాగిరెడ్డి భవన్‌లో జరిగిన సమావేశంలో ఎస్‌కేఎం జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు అధ్యక్షత వహించారు. నవంబర్ 26న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు చేపట్టి రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం, రైతు కూలీ సంఘం, కౌలు రైతు కార్మిక సంఘాల నాయకులు పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తీవ్రంగా విమర్శించారు. ఏపి రైతుసంఘం

మాట్లాడుతున్న చుండూరు రంగారావు

జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.వి. ప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేస్తామంటూ వాగ్దానాలు చేసి రైతులను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఎన్నికల్లో మోసపూరిత వాగ్దానాలతో రైతాంగాన్ని దగా చేస్తున్నట్లు విమర్శించారు. ఎస్‌కేఎం జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు మాట్లాడుతూ కేంద్రం సంయుక్త కిసాన్ మోర్చాకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వెనక్కి తగ్గిందన్నారు. పంటల మద్దతు ధరలకు చట్టపరమైన హామీ ఇవ్వకపోగా, రద్దయిన మూడు నల్ల చట్టాలకంటే ప్రమాదకరమైన విధానాలు రూపొందించిందని విమర్శించారు.

ఏపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకటరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం విదేశీ ఒత్తిళ్లకు లోబడి యథేచ్ఛగా దిగుమతులు పెంచడం వల్ల పొగాకు, పత్తి, శనగ, మిరప వంటి పంటలకు గిట్టుబాటు ధరలు లభించడం లేదన్నారు. కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి కె. వెంకటేశ్వర్లు, రైతుకూలీ సంఘ నేత సి.హెచ్.సాగర్, రైతుకూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. లలిత కుమారి, ఏపి రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు హనుమారెడ్డి మాట్లాడుతూ రైతు, కౌలు రైతు, కార్మిక సంఘాలు ఐక్యంగా ఉద్యమించి నవంబర్ 26 నిరసనను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి. బాలకోటయ్య, పిడిఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్. రాజశేఖర్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు, చెరుకూరి వాసు, పావులూరి అంజయ్య, ఇండ్ల విజయసారధి, బొర్ర రామారావు, దాసరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం జరిగేలా చూస్తాం: జేసీ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

చీమకుర్తి మండలం బండ్లమూడిలో దాడికి గురైన బాధితులకు ప్రభుత్వం తరఫున న్యాయం జరిగేలా చూస్తామని సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ హామీ ఇచ్చారు. ఈ ఘటనలో ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టంలో కేసు నమోదు కావడంతో ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు రిలీఫ్ కింద గురువారం ఆయన ఆర్థిక

చెక్కు అందజేస్తున్న జేసీ గోపాలకృష్ణ

సహాయం అందించారు. కంట్లం ఏసుదాసుకు రూ.50 వేలు, కంట్లం రామయ్యకు రూ.25 వేలు, కంట్లం ఎలీసమ్మకు రూ.25 వేలు, కంట్లం ఏసేపుకు రూ.25 వేలు బ్యాంకు చెక్కులను ఇచ్చారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు, ఒంగోలు ఆర్డీవో కె.లక్ష్మీ ప్రసన్న, తహశీల్దార్ బ్రహ్మయ్య, ఇతర అధికారులు ఉన్నారు.

మెగా ప్లాంటేషన్‌కు సర్వం సిద్ధం

- ఒక్కరోజే నాటనున్న 5 వేల మొక్కలు
- నేడు 'గ్రీన్ ఒంగోలు'లో పాల్గొననున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరంలో ప్రజా సమస్యల పరిష్కారం, నగర సుందీకరణకు చర్యలు చేపట్టిన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలోని ప్రధాన మార్గాలలో శుక్రవారం ఒక్క రోజే 5 వేల మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జిల్లా మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎంపీ మాగుంట, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు. నగరంలో పచ్చదనం పెంచేందుకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు నడుం బిగించారు. నగరంలోని మంగమూరు రోడ్డు, గుంటూరు రోడ్డు, కొత్తపట్నం రోడ్డుతో పాటు 8 ప్రధాన మార్గాలలో శుక్రవారం ఉదయం ఐదు వేల మొక్కలను నాటేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇందుకోసం ఒంగోలు నగరంలోని డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్యాలతో ఎమ్మెల్యే దామచర్ల చర్చించారు. ఒక్కో మొక్కను ఒక్కో విద్యార్థి నాటేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. నగరంలోని ప్రధాన మార్గాలలో మొక్కలు నాటేందుకు గుంతలు కూడా తవ్వి ఉంచారు. మొక్కలను నాటే కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన అధికారులు, సిబ్బంది ఉండేలా చర్యలు చేపట్టారు.

పాల్గొననున్న మంత్రులు

ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఒంగోలు నగరంలో చేపట్టనున్న మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో మంత్రులు, ఎంపి, ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు. శుక్రవారం ఒంగోలులో జిల్లా సమీక్ష మండలి సమావేశం(డిఆర్‌సి)లో రాష్ట్ర దేవాదాయ శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు, కలెక్టర్ పి.రాజాబాబు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు. డిఆర్‌సి సమావేశం ప్రారంభమయ్యే లోపు మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే దామచర్ల భావిస్తున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేషన్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు

నేడు 'గ్రీన్ ఒంగోలు'

ఒంగోలు సబర్బన్: శుక్రవారం నాడు నగరంలో 'గ్రీన్ ఒంగోలు" కార్యక్రమం నిర్వహిస్తున్నామని, నగరంలోని 8 ప్రధాన రహదారులలో 5 వేల మొక్కలు నాటడం జరుగుతోందని కార్పొరేషన్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. ఒంగోలు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న 'గ్రీన్ ఒంగోలు' మెగా ట్రీ ప్లాంటేషన్ ప్రోగ్రాంలో భాగంగా నగరంలో గల వివిధ కళాశాలల యాజమాన్యాలతో గురువారం నాడు ఎన్టీఆర్ కళాక్షేత్రంలో జరిగిన సమావేశంలో మునిసిపల్ ఇంజనీర్‌తో కలిసి కమిషనర్ పాల్గొన్నారు. కమిషనర్ గారు మాట్లాడుతూ కార్యక్రమానికి అన్ని కాలేజీల వారు వారివారి విద్యార్థులతో వస్తారని, ప్రతి బస్ 50 మంది విద్యార్థులతో రావాలని చెప్పారు. నగర పాలక సంస్థ తరపున ప్రతి బస్‌కీ ఒక నోడల్ ఆఫీసర్, రూట్ ఆఫీసర్ విధులు కేటాయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ ఐసయ్య, వివిధ కళాశాలల ప్రతినిధులు పాల్గొన్నారు.